నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 3-12-2023 పేజీలు8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# రైతు సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన

## మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట,డిసెంబర్2(మేజర్‌న్యూస్):నరసన్నపేట మండలం చిక్కాలవలస సచివాలయం పరిధి రైతు భరోసా కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్. ఈ సందర్భంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సన్నా, చిన్న కారు రైతులకు లబ్ధిని చేకూర్చే అనేక కార్యక్రమాలు చేపట్టారని, రైతు భరోసా కేంద్రాల ద్వారా పండిన పంట గిట్టుబాటు ధరతో కొనుగోలు చేసే కార్యక్రమం కూడా జగనన్న సంకల్పమే అని కృష్ణ దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్, పిఏసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, త్రిసభ్య కమిటీ సభ్యులు అంపోలు సుధ,వాకముళ్ళు చక్రధర్, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవికుమార్, వైస్ ఎంపీపీ కింతలి చలపతిరావు, సర్పంచులు పుట్టా ఆదిలక్ష్మి, మొయ్యి లక్ష్మునాయుడు తోపాటు తాహశీల్దార్ ఎ.రామారావు, వ్యవసాయ శాఖ ఎడి రవీంద్ర భారతి, ఏఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎవడ్రా నువ్వు...తమాషాలు చేస్తున్నావా....!

## ఎంపీడీవోపై చిందులేసిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్



విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్ :'ఎవడ్రా నువ్వు.. ఏం తమాషాలు చేస్తున్నావా..' అంటూ కన్నెర్రజేస్తూ ఓ ప్రభుత్వ ఉద్యోగి ఎంపీడీవో పై మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బహిరంగ వేదిక పై మండిపడ్డారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రేవిడి గ్రామంలో శనివారం 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు' అనే కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కృష్ణాపురం, పాండ్రంగి తదితర గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల ఫొటోలు ఎందుకు అప్లోడ్ చేయలేదంటూ మండల వైకాపా అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు ఎంపీడీవో విజయ్ కుమార్‌ను ప్రశ్నించారు. ఆ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొనకపోవడంతో వాటికి సంబంధించినవి అప్లోడ్ చేయలేదని ఎంపీడీవో సమాధానమిచ్చారు. దాంతో ఎమ్మెల్యే బహిరంగ సభమిగతా 2లో

## 'మిచాంగ్' తుఫాన్ ఎదుర్కోడానికి

# అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

## మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదు -తుఫాను హెచ్చరికపై ఏర్పాట్లను సమీక్షించిన కలక్టర్ మల్లిఖార్జున

విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్ :బంగాళాఖాతం ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వల్ల తీర ప్రాంతంలో ఈదురు గాలులతో పాటు సముద్రపు అలలు ఎగిసి పడే అవకాశముందని జారీ చేసిన హెచ్చరికను అనుసరించి తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి సిద్ధంగా ఉండాలని కలక్టరు డా ఏ మల్లిఖార్జున ఆదేశించారు. తుఫాను పై రాష్ట్ర ప్రభుత్వ రియల్ టైమ్ గవర్నెన్స్ చేసిన హెచ్చరికను అనుసరించి శనివారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో వెబెక్స్ ద్వారా జివిఎంసి కమీషనర్ సిఎం సాయి కాంత్ వర్మ తో కలిసి అత్యవసర సమావేశాన్ని కలక్టరు ఏర్పాటు చేశారు. ఈ నెల 4, 5 తేదీలలో మిచాంగ్ తుఫాను మూలంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు . సముద్ర తీర ప్రాంతంలో అధిక వేగంతో గాలులు వీచే అవకాశముందని, ఈ మేరకు తీర ప్రాంత మండలాల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను హెచ్చరిక మూలంగా అధికారులెవరికీ శెలవులు మంజూరు చేయబడవని, మత్స్యకారులను సముద్రంలోనికి వేటకు వెళ్ళరాదని కలక్టర్ హెచ్చరించారు. జివిఎంసి పరిధిలో గత అనుభవాలు దృష్ట్యా ముంపు ప్రాంతాలు , కొండవాలు ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరుకైన నీటి ప్రవాహ కాలువలను ముందుగా గుర్తించి చెత్తను తొలగించాలని పేర్కొన్నారు. తుఫాను తరువాత వెను వెంటనే ముంపు నీటిని తొలగించుటకు అన్ని ఏర్పాట్లు ముందుగా చేసుకోవాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు గ్రామాల్లో త్రాగునీటి సరఫరా చేయాలని ఇందుకు పంపింగ్ స్టేషన్లో డిజిల్ జనరేటర్స్ సిద్ధంగా ఉంచాలని సంబంధిత ఎస్ఇని ఆదేశించారు. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇను తుఫాను సమయంలో ట్రాన్స్ ఫార్మర్స్ రిపేర్స్ వస్తే అందుకు అనుగుణంగా ఇన్వెంటరీ లెవెల్ ట్రాన్స్ ఫార్మర్స్ సిద్ధం చేయాలన్నారు. వర్షం తరువాత మిగతా 2లో




### కలెక్టరేట్, జీవీఎంసీల్లో తుఫాన్ కంట్రోల్ రూములు ఏర్పాటు

కలెక్టరేట్ తుఫాన్ కంట్రోలు రూం నెంబర్లు: 0891-2590102, 0891-2590100.

జీవీఎంసీల్లో తుపాన్ కంట్రోలు రూం నెంబర్లు:

టోల్ ఫ్రీ నెం:180042500009

కంట్రోల్ రూమ్ నెం: 0891-2869106

విశాఖపట్నం, డిసెంబర్ 2: మిచాంగ్ తుఫాన్ కారణంగా జిల్లా కలెక్టరేట్, జివిఎంసి విభాగంలో తుఫాన్ కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలక్టర్ డా ఏ మల్లిఖార్జున తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ కంట్రోల్ రూం. 0891-2590102, 0891-2590100 , జీవీఎంసీల్లో విభాగంలో మిగతా 2లో

# తుఫాన్ కారణంగా భారీగా రైళ్ల రద్దు

## విశాఖ మీదుగా రాకపోకలు సాగించే రైళ్లనూ రద్దు చేసిన తూకో రైల్వే

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్** :తుఫాన్ పుణ్యమాని పెద్ద ఎత్తున రైళ్లను తూర్పు కోస్తా రైల్వే రద్దు చేసింది. అన్ని మార్గాల్లోనూ రైళ్లను వరుసగా రద్దు చేస్తున్నారు. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణీకులకు ముందస్తు సమాచారం అందిస్తున్నారు. రైళ్లు ఏ వేళలో ఏ మార్గంలో ప్రయాణిస్తుందో చెప్పలేమంటూ సందేహాలను తెలియజేస్తూ రద్దయినా అవ్వవచ్చని స్పష్టం చేస్తోంది. రద్దు చేసుకోవడమే మంచిదని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. విశాఖ నుంచి కిరండూల్ మార్గంలోనూ...హౌరా మార్గంలోనూ, రాజమండ్రి...విజయవాడ, రాయగడ మార్గాలలో మిగతా 2లో



## జీవీఎంసీ జోన్-5లో అర్ధరాత్రి వేళల్లో..

# అక్రమ నిర్మాణాలు జోరు!

### కొనసాగుతున్న నిర్మాణాలు.. కన్నెత్తిచూడని యంత్రాంగం

### 54వ వార్డు, జ్యోతినగర్‌లో అక్రమంగా 3వ అంతస్తు నిర్మాణం

### సచివాలయానికి పక్కనే నిర్మించినా.. పట్టించుకోని టౌన్ ప్లానింగ్‌లోని అవినీతిపరులు!



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

జీవీఎంసీలో అవినీతి కాసులను తీసుకోవడంలో సిబ్బంది ముందుంటారు. నియమ నిబంధనలను పాటించడంలో తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ వుంటారు. అదీ కూడా జోన్-5లో మాత్రం మరింత అధికంగా వుంటారు. ఎందుకంటే.. కాసులు కోసం ప్యాకేజీలతో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం ఒక కారణంగా మారింది. టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో ప్లానింగ్ సెక్రటరీ నుంచి ఉన్నతాధికారుల వరకూ అందరూ అవినీతికి అజ్యం పోస్తున్నారు. వీరితో పాటు సర్వేయర్ రిపోర్టులు ఇవ్వడంలో, ఎన్టీపీలు ప్లాన్ ఇవ్వడంలోనూ అంతా అవినీతి రాజ్యమేలుతుంది. సరికదా ఏదో ప్లాన్ వచ్చింది అనుకుంటే అందుకు విరుద్ధంగా బిల్డర్ తనకు నచ్చిన విధంగా నిర్మాణాలు జరుపుతూ వుంటుండడం పరిపాటిగా మారింది. అదనపు ఫ్లోర్ వేస్తూ తమ వ్యాపారాలను విస్తృతం చేసుకుంటున్నారు. నిర్మాణం ప్లాన్ ప్రకారం జరుగుతుందా? లేదా? ఏమైనా నిబంధనలకు విరుద్ధం ఉందా? అని ఎప్పటికప్పుడు సచివాలయం నుంచి పర్యవేక్షణ కొనసాగాలి. నిర్మాణం అనంతరం పోస్టు వెరిఫికేషన్ చేయాల్సింది. అటువంటిది ఏకంగా బంజర్ స్థలాన్ని కబ్జాచేసి దర్జాగా నిర్మాణం జరుపుతున్నారు, ఓ బడా నకిలీ బిల్డర్. ఆయనను అందరూ ప్రోత్సహించడం కొసమెరుపు. జీవీఎంసీ 54వ వార్డ్ పరిధి జ్యోతినగర్, మర్రిపాలెం, డోర్ నెంబర్ 38-19-77/2, అస్సెస్మెంట్ నెంబర్ 1086250814, సర్వే నెంబర్ 69/1 కి చెందిన జి. అప్పల రాజు, ఎం. రాంజీ అనే వ్యక్తులు గ్రౌండ్, ఫస్ట్ అండ్ సెకండ్ ఫ్లోర్ భవన నిర్మాణం కొరకు జీవీఎంసీకి ప్లాన్ అప్లై చేశారు. జోన్ 5 టౌన్ ప్లానింగ్ అధికారులు బి.ఎ. నెంబర్ 1086/5281/ బి/ జోన్5/ ఎంఈఎం/2022 తో జీ + వన్ సింగిల్ యూనిట్‌కి అనుమతి తీసుకుని ఎటువంటి సెట్ బ్యాక్స్ వదలకుండా దర్జాగా నిర్మాణం జరుపుతున్నారు. దీనిపై జోనల్ కార్యాలయానికి పలు ఫిర్యాదులు అందాయి. అధికారులు పర్యవేక్షించి నిర్మాణానికి అడ్డుచెప్పి ఆపించారు. ఇదేంటి అనుమతి పొందారుగా, అధికారులు అడ్డు చెప్పడమేంటి అని అనుకోవచ్చు. ఈ ఆనుమాతులన్నీ దొడ్డిదారిన పొందిన అనుమతులుగా ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ మిగతా 2లో

## రసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు

# ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలి

### ఫ్యాక్టరీల పరిసర గ్రామాల వారికి ప్రమాదాలు జరిగినపుడు చేపట్టాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి- ప్రమాదాల నివారణపై నెలరోజుల్లోగా పరిశ్రమల నుంచి ప్రణాళికలు అందాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రమాదకర రసాయనాలను నిల్వచేసే పరిశ్రమల ద్వారా విపత్తులు సంభవించకుండా ఆయా పరిశ్రమలు తగిన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి విపత్తుల నిర్వహణ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ప్రమాదకర రసాయనాలు నిల్వచేసే లేదా వాటిని వినియోగించే పరిశ్రమల వల్ల జరిగే ప్రమాదాల నివారణకు ఏర్పాటైన జిల్లా (క్రైసిస్ గ్రూప్) విపత్తుల నిర్వహణ కమిటీ తొలి సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయా రసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యలు, ప్రమాదాలు జరిగిన వెంటనే వివిధ ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు చేపట్టాల్సిన సహాయక చర్యలపై చర్చించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఆవరణలో జరిగే ప్రమాదాలకు సంబంధించి ఆయా పరిశ్రమలు ఎలాంటి చర్యలు చేపడుతున్నాయో వాటి ప్రణాళికలను నెలాఖరులోగా జిల్లా స్థాయి కమిటీకి అందజేయాలని ఆదేశించారు. ప్రమాదకర రసాయనాలను ట్యాంకర్ల ద్వారా రవాణా చేసే టపుడు తగిన భద్రత నియమాలు పాటించేలా రవాణాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.రసాయనాలు తీసుకువెళ్లే ట్యాంకర్లు మార్గమధ్యంలో తమకు తోచిన ప్రదేశంలో నిలిపివేయకుండా, వాటిని నిలిపిన ప్రదేశం, ఆయా రసాయనాలకు సంబంధించిన సమాచారం సమీపంలోని పోలీసు, ఫైర్ తదితర శాఖల అధికారులకు తెలియజేసేలా స్పష్టమైన నిబంధనలు రూపొందించాలన్నారు. ఆయా వాహనాలకు ప్రమాదం జరిగినపుడు దానివల్ల ఆ సమీప ప్రాంతంలోని వారికి సమస్యలు లేకుండా చూసేందుకు హెచ్చరిక వ్యవస్థలు కూడా ఏర్పాటు చేయాల్సి వుందన్నారురసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగే సమయంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ఆయా పరిశ్రమలు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై అవగాహన, సన్నద్ధత కోసం ఈనెల 21న మాక్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేవించారు. మైలాన్ పరిశ్రమలో దీనిని నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నట్టు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ తెలిపారు.ఆయా రసాయనిక పరిశ్రమల సమీప గ్రామాల ప్రజలకు ప్రమాదాలు జరిగే సమయంలో ఏవిధంగా వ్యవహరించాలనే అంశంపై, తమ స్వీయరక్షణతో పాటు తమ ప్రాంత ప్రజల రక్షణ ఏవిధంగా చేపట్టాలనే అంశంపై శిక్షణ ఇవ్వాలన్నారు. విశాఖలోని సివిల్ డిఫెన్స్ విభాగం ద్వారా ప్రజలకు యీ అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా వున్నట్టు సివిల్ డిఫెన్స్ డిప్యూటీ కలెక్టర్ పద్మలత చెప్పారు.పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగేటపుడు పరిసర గ్రామాల వారికి, సమీపంలోని పోలీస్, ఫైర్ స్టేషన్లలో అప్రమత్తం చేసే హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ వలంటీర్లకు ప్రథమ చికిత్స అందించడంలో శిక్షణ ఇచ్చి అత్యవసర సమయాల్లో వీరి సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా మిగతా 2లో

## విశాఖ వాసుల అభిరుచులను ప్రతిబింభించే వస్త్రాలయం

# ఆర్‌ఎస్ బ్రదర్స్

### 14వ షోరూమ్ ప్రారంభోత్సవంలో మెగా హీరో వరుణ్ తేజ్

### హాజరైన మంత్రి గుడివాడ, ఎంపీ ఎంవీవీ, ఎమ్మెల్యే, మేయర్




**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్** :విశాఖ వాసుల అభిరుచులను ప్రతిబింబించే నాణ్యమైన వైవిధ్యభరితమైన వస్త్రాలు ఆర్‌ఎస్ బ్రదర్స్ సొంతమని మెగా హీరో వరుణ్ తేజ్ అన్నారు.శనివారం జగదాంబ జంక్షనలోని ఆర్‌ఎస్ బద్రర్స్ 14వ షోరూంను ప్రముఖ టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ సమక్షంలో వైభవోపేతంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మిగతా 2లో

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది

### -యువత ఓటర్ నమోదులో ఆసక్తి పెంచుకోవాలి

### -ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్



**పార్వతీపురం, డిసెంబర్2, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పునాది వంటిదని నవ సమాజ నిర్మాణానికి ఆయువు పట్టని అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సాలూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్ పిలుపునిచ్చారు. రానున్న ఏడాది జనవరి ఒకటవ తేదీ నాటికి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు అర్హులని యువత బాధ్యతతో నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అలాగే ఇప్పటివరకు ఓటు హక్కు పొందని ఇతరులు కూడా పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా సాలూరు నియోజకవర్గం కొత్తవలస పరిధిలో చేపడుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని, ఈవీఎం మిషన్లో డిమానిస్ట్రేషన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న బి ఎల్ ఓ లతో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ వేముల పనిచేసే విధానాన్ని పరిశీలించి ఎక్కడ ఎటువంటి సాంకేతిక లోపాలు ఉన్న వెంటనే సరి చేసుకోవాలని సూచించారు. నమోదు ప్రక్రియలో భాగంగా ఫారం 6,7,8 లను అందుబాటులో ఉంచి ఓటర్ల పేర్లు నమోదు తో పాటు తొలగింపూ మిగతా 2లో



## 'మిచాంగ్' తుఫాన్ ఎదుర్కోడానికి

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ వెను వెంటనే పునరుద్దరించాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఇ పవర్ చార్జర్స్ , పవర్ కట్టర్స్ , పవర్ సాస్ తదితర పరికరాలతో సిద్ధంగా ఉండాలని కలక్టరు ఆదేశించారు. అందరు టెలికాం ఆపరేటర్లు మొబైల్ సిగ్నల్స్ కు అంతరాయం లేకుండా జనరేటర్స్ వంటి సదుపాయాలు ముందుగా ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలన్నారు . పౌరసరఫరాల శాఖాధికారులను రేషన్ సిద్ధంగా ఉంచాలని, రక్షిత కేంద్రాలలో రేషన్ పంపిణీపై సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ జేడిని రైతులకు తుఫాను సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. పొలాల్లో ఉన్న పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించేటట్లు రైతులకు సమాచారం అందించాలని అన్నారు. సైక్లోన్ రిలీఫ్ సెంటర్స్ అన్ని కండీషన్లో ఉంచాలని, శానిటేషన్ చేయించాలని రెవెన్యూ అధికార్లకు కలక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని మెడికల్ క్యాంప్స్ పెట్టి మందులు అందుబాటులో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కెజిహెచ్ , ఏరియా ఆసుపత్రులు , కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది అలర్ట్ గా ఉండాలని పేర్కొన్నారు . అగ్ని మాపక శాఖ అన్ని కేంద్రాలు పూర్తి సన్నద్ధత తో ఉండాలని , ఆశ్కా లైట్స్ అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. తహసిల్దార్లు అందరూ తుఫాను సమయంలో ప్రజలను అవసరం మేరకు సైక్లోన్ షెల్టర్లకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ పరిధిలో 25, గ్రామీణప్రాంతంలో 20 తుఫాను రక్షిత కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు. వీటిలోసుమారు యాభై వేల మందికి వసతి కల్పించవచ్చని అన్నారు. ఈ కేంద్రాలలో భోజన ఏర్పాట్లు, లైటింగ్ సదుపాయం , మెడికల్ కిట్స్ , దుప్పట్లు , మంచినీరు వంటి సదుపాయాలతో సిద్ధంగా ఉండాలని జివిఎంసి జోనల్ కమీషనర్లను ఆదేశించారు. ఎన్.డి.అర్.ఎఫ్ , ఎస్డి.ఆర్.ఎఫ్ దళాలు సిద్ధంగా ఉన్నాయని , అవసరం మేరకు వారి సేవలు తీసుకుంటామని అన్నారు. జెడ్పి సీఈవో ఎంపీడీవోలు, పంచాయత్ రాజ్ , ఆర్ డబ్ల్యూ ఎస్ సహకారంతో గ్రామాలలో తుఫాను సహాయక కార్యక్రమాలు చేపట్టాలన్నారు . గ్రామ, వార్డ్ సచివాలయ సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తత కలిగి విధులలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పోలీసు శాఖ అధికారులు తుఫాను ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలని కలక్టరు తెలిపారు. ఈ వెబెక్స్ సమావేశంలో రెవెన్యూ , జివిఎంసి , వ్యవసాయ శాఖ , ఆర్ డబ్ల్యూ ఎస్ , పంచాయత్ రాజ్ , జెడ్పి సీఈవో , రోడ్లు , భవనాలు శాఖ , వైద్య శాఖ , ఎపిఇపిడిసిఎల్ , సమాచార శాఖ తదితర శాఖల ఉన్నతాధికారులు, మండల

## తుఫాన్ కారణంగా భారీగా రైళ్ల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణించే దాదాపు అన్ని రైళ్లకూ ఇదే పరిస్థితి నెలకొందని శనివారం రైల్వే వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. వివిధ రైల్వే స్టేషన్ల నుంచి విశాఖ మీదుగా రాకపోకలు సాగించే దూర ప్రాంతపు ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ 2,3,4,5,6 తేదీల్లో దాదాపు 42 రైళ్లను రద్దు చేసినట్టు వాల్తేరు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి శనివారం ప్రకటించారు. అలాగే చిచౌంగ్ తుఫాన్ కారణంగా తూర్పు కోస్తా రైల్వే పరిధి మీదుగా ప్రయాణించే 54 రైళ్లను రద్దు చేసినట్టు వెల్లడించారు. విశాఖ నుంచి బయల్దేరే 12 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు.

## ఎవడ్రా నువ్వు...తమాషాలు చేస్తున్నావా...!

(మొదటి పేజీ తరువాయి)

అని కూడా చూడకుండా అందరి ముందూ ఎంపీడీవోను నోటికొచ్చినట్లు మాట్లాడారు. చేతిలో ఏదైనా ఉంటే అది ఎంపీడీవోపైకి విసిరేసినంత దూకుడు చేశారు. ఎమ్మెల్యే పక్కనున్న వైసీపీ నేతలు సముదాయించకపోతే ఏకంగా ఆ అధికారిని కొట్టేసేవాడని అంతా చెప్పుకుంటున్నారు. అప్లోడ్ చేస్తానని బహిరంగంగానే ఆ ఎంపీడీఓ చెబుతున్నా ఆయన మాట ఖాతరు చేయకుండా ఎమ్మెల్యే ఒంటి కాలిపై లేవడాన్ని ఉద్యోగ సంఘాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. ఇలా అయితే భవిష్యత్తులో పని చేయలేమంటున్నారు. ఈ విషయమై సోమవారం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు.

## రసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు

(మొదటి పేజీ తరువాయి)

ఫ్యాక్టరీల్లో రసాయనాలతో పార్క్ చేసిన ట్యాంకర్లను వెంటనే తరలించేందుకు వీలుగా అత్యవసర గేటును అదనంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో అత్యంత ప్రమాదకర రసాయనాలు నిల్వచేసే పరిశ్రమలు లేవని, అయితే ప్రమాదకర రసాయనాలు నిల్వచేసే ఫ్యాక్టరీలు పది వరకు వున్నట్టు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.వి.వి.ఎస్.నారాయణ చెప్పారు. వీటిలో ఎనిమిది పరిశ్రమలు ప్రమాదాలు జరిగినపుడు హెచ్చరించే సెన్సర్ వ్యవస్థలు కలిగివున్నాయని, మరో రెండు పరిశ్రమల్లో ఏర్పాటు కావలసి వుందని వివరించారు. అవి ఏర్పాటు కావలసి వున్న రాజాంలోని వెంకటశ్రీనివాస, సీతారామ ఆయిల్ మిల్స్‌లో నెలరోజుల్లోగా ఏర్పాటు చేయించాలని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాంప్రకాష్, విశాఖలోని జాయింట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత, రవాణాశాఖ అధికారి రమేష్, ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ డి.పి.ఎం. రాజేశ్వరి, డి.ఎం.హెచ్.ఓ. డా.భాస్కరరావు, రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ ప్రసాదరావు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది

(మొదటి పేజీ తరువాయి)

విషయాలలో స్పష్టమైన వివరణ చూపించాలని ఎక్కడా సిబ్బంది ఆలస్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నిబంధన వలి మేరకు బాధ్యతలు చేపట్టాలని తెలిపారు.

**తుఫాన్ పట్ల అప్రమత్తం అవ్వండి....**

తూర్పు కోస్తా ప్రాంతంలో రానున్న రోజుల్లో తుఫాన్ హెచ్చరికలు వాతావరణ శాఖ చేసిన నేపథ్యంలో అధికారులంతా సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టి రైతులకు ప్రజలకు ఇతర వర్గాలకు వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు నష్టం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతాంగానికి వరి దిగుబడి కోతలు అయిపోయిన నేపథ్యంలో ధాన్యం సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పెద్ద పదం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తూ తూనికల పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆర్బికే సిబ్బంది రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని అలాగే రైతులు కూడా ప్రభుత్వ నిబంధనలు మేరకు తేమశాతం ఇతరత్రా విషయాల్లో జాగ్రత్తలు వహించాలని సూచించారు. దళారుల చేత నమ్మి తక్కువ ధరకు ధాన్యమును విక్రయించవద్దని కనీసం మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆర్థికంగా లబ్ధి పొందాలని సూచించారు.

**10 తరగతి ఉత్తీర్ణతపై శ్రద్ధ పెట్టాలి..**

పివో తన పర్యటనలో భాగంగా కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల తనిఖీ చేపట్టారు. ముందుగా సిబ్బందితో మాట్లాడి పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలు వారి చదువు ఇతర ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. పరీక్షా సమయం అయినందున విద్యార్థులను ఆరోగ్యపరంగా కూడా జాగ్రత్తగా ఉండేలా సిబ్బంది చర్యలు చేపట్టాలని విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో వారి ఆరోగ్యం కూడా అంతే అవసరమని తాజా ఆకుకూరలు రుచికరమైన ఆహారము అందివ్వాలని కాచి చల్లార్చిన నీటిని తాగు నిమిత్తము అందుబాటులో ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ వహించవద్దని వివిధ సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాన్ని ఒక్కొక్కరిగా గుర్తించి వెనుకబడిన విద్యార్థులను గమనించి ఆయా సబ్జెక్టులలో ప్రత్యేక తర్ఫీదును ఇచ్చే విధంగా ముందుకు పోవాలని శత శాతం ఫలితాలు తోపాటు నాణ్యమైన విద్య అభ్యసించేలా గురువులు తీర్చిదిద్దాలని కేవలం ఫలితాలు కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని తెలిపారు. మెరుగైన ఫలితాల కోసం పిఓ సిబ్బందికి విద్యార్థులకు పలు సూచనలు చేసి చిత్తశుద్ధి క్రమశిక్షణతో కార్యాచరణ నిర్ణయించుకొని ఆర్థిక ముందుకు పోవాలని సలహా ఇచ్చారు. పర్యటనలో సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వాసుల అభిరుచులను ప్రతిబింబించే వస్త్రాలయం



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం, ఐటి శాఖల మంత్రి గుడివాడ అమరనాథ్, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, విశాఖ దక్షిణ శాసనసభ సభ్యులు వాసుపల్లి గణేశ్ కుమార్, మేయర్ హరి వెంకట కుమారి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ ప్రత్యేకమైన బ్రాండ్ గా ఎదిగిన ఆర్.ఎస్. బ్రదర్స్ అభివృద్ధి తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ షోరూంలో సరసమైన ధరలలో నాణ్యమైన వస్త్రాలు లభిస్తున్నాయని వివరించారు. వివాహాది శుభాకార్యాలతో పాటుగా క్రిస్మస్, సంక్రాంతి వంటి పర్వదినాలకు ప్రతి కుటుంబానికీ సరిపోయే వెరైటీల కోసం ఆర్.ఎస్. బ్రదర్స్ లో షాపింగ్ చేయాలని ఉత్తరాంధ్ర వాసులను ఆయన కోరారు. ఆర్.ఎస్. బ్రదర్స్ రీటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి.ప్రసాదరావు తదితరులు మాట్లాడుతూ తమ సంస్థ అగ్రశ్రేణి బ్రాండ్ గా రెండు తెలుగు రాష్ట్రాలలోనూ గొప్ప రికార్డు నెలకొల్పిందని, భవిష్యత్తులో షోరూముల సంఖ్యను విస్తరించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మీడియా ప్రతినిధులకు తెలిపారు. జగదాంబ సెంటర్ లోని తమ షారూంలో 4 లక్షల పైచిలుకు వెరైటీలు ఉన్నాయని, వాటిలో రూ.150 ప్రారంభ ధరతో కూడిన ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, అలాగే కంచిపట్టు, ఫ్యాన్సీ చీరెలు, డ్రెస్ మెటీరియల్స్, వెస్టన్ వేర్, బ్రాండెడ్ మెన్స్వేర్, ఎత్నిక్ వేర్, కిడ్స్ వేర్ వంటి అనేక వెరైటీలు విశాఖవాసుల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంచామన్నారు. రానున్న పెళ్లి సీజన్‌లను దృష్టిలో ఉంచుకుని కంచిపట్టు చీరెలను సాధికారిక ధరలకు విక్రయిస్తున్నామని డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. 'దేశంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా సేకరించిన ఫ్యాన్సీ చీరెలు తమ షోరూమ్లో ప్రత్యేకంగా లభిస్తున్నాయని డైరెక్టర్ ఎస్. రాజమౌళి అన్నారు. కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచుల్ని ప్రతిబింబించే స్థాయిలో తమ షోరూమ్ విశాఖ మహానగరవాసుల అభిమానాన్ని తప్పక చూరగొంటుందని.. డైరెక్టర్. టి.ప్రసాదరావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వస్త్రప్రియులైన విశాఖవాసులకు ఆర్.ఎస్. బ్రదర్స్ ప్రత్యేకంగా స్వాగతం పలుకుతూ, ప్రారంభోత్సవ ఆఫర్ గా 'కాస్ట్ టు కాస్ట్ సేల్స్' ప్రకటించిందన్నారు. రానున్న వివాహ, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి వేడుకలకు శుభారంభం పలుకుతూ వస్త్ర ప్రియులందరికీ శుభాకాంక్షలు తెలియజేసింది.

## అక్రమ నిర్మాణాలు జోరు!

(మొదటి పేజీ తరువాయి)

బంజరీ స్థలానికి ఎటువంటి డాకుమెంట్స్ లేవు, ఏమి లేకుండా అధికారులు ఏవిధంగా భవన నిర్మాణానికి బి.ఏ. నెంబర్ జారీ చేశారో వారికే ఎరుక. ఈ కథ అంతా తెలుసుకున్న ఓ స్థానిక నాయకుడు ఐదు లక్షలు తీసుకొని నిర్మాణ దారునికి బారోసా ఇచ్చారు. దీంతో బిల్డర్ దర్జాగా నిర్మాణం చేస్తుండగా స్వయంగా జోనల్ కమీషనర్ పర్యవేక్షించి బిల్డర్ని హెచ్చరించడం జరిగింది. ఇంక చేసేది లేని బిల్డర్ స్థానిక నాయకుడ్ని తిరిగి సంప్రదించగా పగలు పనిచేయకండి. రాత్రులు పనిచేసుకోండి అని చెప్పి మోహం చాటేశారు. దీంతో చేసేది లేక ఆయన ఇచ్చిన సలహాని పాటిస్తూ అదనంగా మరో ఫ్లోర్ నిర్మాణం కి చకచకా పని జరిపించేస్తున్నాడు బిల్డర్. రోణంకి విజయచంద్రుడు అనే గుర్తింపులేని బిల్డర్ ఈ అక్రమ నిర్మాణలతో పాటు మరో రెండుచోట్ల వంశీనగర్, మాధవదార వంటి ప్రాంతాల్లో ఇటువంటి నిర్మాణాలే చేయడం వీరికి అధికారులు అండగా ఉండటం ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో వారికి సహాయసహకారాలు అందిస్తారో వేచిచూడాల్సిందేనట!

## యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టండి

**- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు**

**- ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం తనిఖీ**



**విజయనగరం బ్యూరో/డెంకాడ/ గంట్యాడ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** యువ ఓటర్ల నమోదుపై బిఎల్‌ఓలు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆమె శనివారం గంట్యాడ మండలం రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరవ ఎంపియుపి స్కూల్, డెంకాడ మండలం జొన్నాడ పోలింగ్ కేం ద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. బిఎల్ ఓల రిజిష్టర్‌లు, క్లెయిములు, ధరఖాస్తులను తనిఖీ చేశారు. ఫారమ్ 6,7,8లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 18 ఏళ్లు దాటి న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. శని,ఆదివారాల్లో నిర్వహి స్తున్న ప్రత్యేక నమోదు కార్యక్రమంలో ప్రధానంగా దీనిపైనే దృష్టి సారించాలని సూచించారు. అలాగే డోర్ టు డోర్ సర్వేని అత్యంత పకడ్బంధీగా నిర్వహించాలని, ప్రతీ ఇంటికీ బిఎల్‌ఓలు తప్పనిసరిగా వెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఒకే డోర్ నెంబరులో పదిమంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లు, సున్నా లేకా తప్పుడు డోర్ నెంబర్లు నమోదైన ఇళ్లకు వెళ్లి, తనిఖీ చేసి జాబితాల్లో సరిచేయాలని సూచించారు. మరణించిన ఓటర్ల ఇళ్లకు వెళ్లి, నోటీసులు ఇచ్చి వారి పేర్లను తొలగించాలని ఆదేశించారు. ఎటువంటి తప్పులు లేకుండా అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో గంట్యాడ తాశిల్దార్ పి.నీలకంఠేశ్వరరెడ్డి, డిప్యుటీ తాశిల్దార్ సతీష్, డెంకాడ తాశిల్దార్ ఆదిలక్ష్మి, డిటిలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో కాలుష్య నివారణ దినోత్సవం

**అరకులోయ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ సూచనల మేరకు రసాయన శాస్త్రం విభాగం, జాతీయ సేవా పథకం సంయుక్తంగా కళాశాలలో జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం కార్యక్రమం చేపట్టాయి. జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు గుర్తుగా జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకురాలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముష్యా,అనిత కుమారి మాట్లాడుతూ కాలుష్య నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టాలన్నారు. కాలుష్య నివారణకు తక్కువ వినియోగం, పునర్వినియోగం రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) అనే ఫార్ములను అనుసరించాలని విద్యార్థినీ, విద్యార్థులకు అనిత కుమారి వివరించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సి పల్స్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీ ర్లు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కళాశాలలవైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.పుష్పరాజ్, పట్టాసి. చలపతిరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. కొండబాబు, అధ్యాపకులు గణేష్, సుందరీరాణి, లచ్చన్న, గురువయ్య, అప్పారావు,రాజు, సంధ్యారాణి, బోధ నేతర సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెటర్న్ స్పోర్ట్స్ ద్రోణాచార్యుడు కోనాడ జయరాం

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ : భీమిలి ప్రాంతానికి తొలితర%శీ% వెటర్నరీ స్పోర్ట్స్ ద్రోణాచార్యుడు మన కోనాడ జయరాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. కోనాడ జయరాం (78) శుక్రవారం సాయంత్రం పరమపదించారు. అంత్యక్రియలు మరియు అభిమానుల సందర్శన నిమిత్తం భీమిలిలో గల వారి స్వగృహం నందు పార్థివదేహాన్ని ఉంచడమైనది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు, వైసిపీ నాయకులు మైలపల్లి లక్ష్మణరావు,మాజీ ఎక్సైజ్ ఎస్. ఐ. రాజారావు జయరాం పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పలు రకాలైన తర్ఫీదులిచ్చి వారి గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని గంటా నూకరాజు అన్నారు. మొదటితరం వెటర్న్ స్పోర్ట్స్ ద్రోణాచార్యుడిగా భీమిలి ప్రజలు పిలుచుకొనే మన కోనాడ జయరాం ఇక మనమధ్య లేరు అనే వార్త నా మనసుని కలసివేసిందని అన్నారు. ఆయన లేనిలోటు మన భీమిలి ప్రజలకు ఊహకు అందని వార్తగానే ఉంటుందని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా వారి పవిత్ర ఆత్మ శాంతించాలని, వారి కుటుంబసభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని గంటా నూకరాజు కోరారు. అంత్యక్రియలు పూర్తి అయినంతవరకు వారితోనే ఉండి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో వారి కుమార్తులు కొన్నాడ సుబ్రహ్మణ్యం కుమార్, వీర ఆంజనేయ కుమార్, భార్య వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పైనాపిల్ కాలనీలో వైయస్సార్ పార్టీ జెండా ఆవిష్కరణ



**- కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**

ఆరిలోవ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆదేశాల మేరకు తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ వార్డు,12వ సచివాలయం పైనాపిల్ కాలనీ పరిధిలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన పథకాల బోర్డుని ఆవిష్కరించి, అనంతరం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించారుఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లుకొల్లూరు సుబ్బారావు, గోపాల్, కామేష్, నారాయణ, డేవిడ్ భాస్కర్ బంగారమ్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో కొత్త ఎలివేటర్ టెస్టింగ్ టవర్, ల్యాబ్‌లతో టెస్టింగ్ స్టాండర్డ్‌లను ఎలివేట్ చేస్తున్న కోన్

### పరిశ్రమలో ప్రముఖమైన హై-స్పీడ్ టెస్టింగ్ సౌకర్యాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** భారతదేశంలో కొత్త ఎలివేటర్ టెస్టింగ్ టవర్, ల్యాబ్‌లతో టెస్టింగ్ స్టాండర్డ్‌లను ఎలివేట్ చేస్తున్నది కోన్ అని కోన్ కార్పొరేషన్ ప్రెసిడెంట్, సీఈవో హెన్రిక్ ఎర్న్‌రూత్ తెలిపారు. పరిశ్రమలో ప్రముఖమైన హై-స్పీడ్ టెస్టింగ్ సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు. కోన్ ఎలివేటర్స్ ఇండియా, కోన్ కార్పొరేషన్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఇదన్నారు. టవర్, ల్యాబ్‌లతో సహా అత్యాధునిక రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఎలివేటర్ టెస్ట్ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త సౌకర్యం భారతదేశంలోని కోన్ ప్రాంగణం అయిన చెన్నైకి సమీపంలోని శ్రీపెరంబుదూర్‌లో ఉందన్నారు. టెస్ట్ టవర్ బహుళ షాఫ్ట్‌లను కలిగి ఉందన్నారు. వీటిలో చాలా వరకు ఎత్తైన, మధ్యస్థాయి పరిష్కారాలను ఎలివేటర్ ,ఎస్కలేటర్ భాగాల పరీక్ష కోసం ప్రయోగశాలలను పరీక్షించడానికి రీకాన్ఫిగర్ చేయవచ్చన్నారు. ఆర్ అండ్ డీకి బాధ్యత వహించే కోన్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సెటప్ చేయబడి, నిర్వహించబడుతున్న సదుపాయం, ప్రపంచంలోని మొట్టమొదటి డిజిటల్‌గా కనెక్ట్ చేయబడిన ఎలివేటర్ అయిన కోన్ డీఎక్స్ ని కలిగి ఉందన్నారు. టెస్ట్ టవర్, ఆర్ అండ్ డీ పరీక్ష ప్రక్రియలు, పరికరాలు అత్యధిక భద్రత నాణ్యమైన ఉత్పత్తులు పరిష్కారాలను నిర్ధారించడానికి వివిధ రకాల నాణ్యత విశ్వసనీయత పరీక్షలను నిర్వహించడం కోసం నిర్మించబడ్డాయని తెలిపారు. గత 39 సంవత్సరాలుగా ఎలివేటర్ తయారీలో గొప్ప చరిత్రతో భారతదేశంలోని కోన్ ఇప్పుడు ఎస్కలేటర్ ఉత్పత్తిలోకి ప్రవేశించడం ద్వారా తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోందని తెలిపారు. ఇన్నోవేషన్-ఆధారిత విధానాన్ని ప్రభావితం చేస్తూ కోన్ తన ఇంజినీరింగ్ ఎక్సలెన్స్‌ను చెన్నై సమీపంలోని ప్రపంచ-స్థాయి ఎలివేటర్ తయారీ కేంద్రంలో వినియోగదారులకు అత్యాధునిక నిలువు రవాణా పరిష్కారాలను అందించడానికి ఉపయోగించుకుంటుందని తెలిపారు. ఈ అధునాతన సదుపాయంలో ఉత్పత్తి చేయబడిన మొదటి ఎస్కలేటర్ పైలట్ బ్యాచ్, అత్యున్నత పరిశ్రమ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా కొత్త అత్యాధునిక ల్యాబ్‌లలో కఠినమైన పరీక్షలకు గురైందన్నారు. నాణ్యత, మన్నిక భద్రత పరంగా తమ ఎస్కలేటర్లు కస్టమర్ అంచనాలను అధిగమిస్తాయని కోన్ బృందం నమ్మకంగా ఉందని తెలిపారు. టెస్ట్ టవర్, ఆర్ అండ్ డీ సెంటర్ ఎలివేటర్ ఎస్కలేటర్ మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను తీర్చడానికి మా కస్టమర్‌ల భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎలివేటర్ పరిశ్రమ బలమైన వృద్ధికి దోహదపడే అనేక అవకాశాలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా కోన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ గోస్సేన్ మాట్లాడుతూ టెస్ట్ టవర్ కోన్ ఇండియా ప్రయాణంలో ఒక పెద్ద పురోగతి అన్నారు. ఇది కస్టమర్‌లకు బాధ్యత, నిబద్ధతను కలిగి ఉంటుందన్నారు. భారతదేశం ఎగుమతుల కోసం ఎలివేటర్ పరిశ్రమ ప్రస్తుత, భవిష్యత్తు డిమాండ్‌లను తీర్చడం మా లక్ష్యమన్నారు. మా రిటైల్, కమర్షియల్, హెల్త్‌కేర్, ఆఫీస్, రెసిడెన్షియల్ కస్టమర్‌ల కోసం తక్కువ, మధ్యతరగతి ఎత్తైన విభాగాలను అందించడానికి మా ఆర్ అండ్ డీ ఇప్పుడు అంతర్గత పరీక్ష సామర్థ్యాలతో అధికారం పొందిందన్నారు. కొత్త టెస్ట్ టవర్ అత్యాధునిక ప్రయోగశాలలతో భారతీయ మార్కెట్‌కే కాకుండా గ్లోబల్ ఎలివేటర్ మార్కెట్‌కు కూడా సేవలందిస్తున్నామని తెలిపారు. మా సాంకేతిక బృందం ఇప్పుడు కోన్ గ్లోబల్ టీమ్‌లతో మరింత బలంగా సహకరిస్తుందన్నారు. సమిష్టిగా ఇన్నోవేషన్, టెక్నాలజీ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు.

## ట్రైబల్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాంలో విద్యార్థులు



**అరకులోయ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** గత నెలాఖరులో వారణాసిలో జరిగిన 15 ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో గిరిజన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్టు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ నవంబర్ 22 నుంచి 28వతేదీ వరకు నిర్వహించిన పలు వినూత్న కార్యక్రమాల్లో తమ కళాశాలకు చెందిన10మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారని ఆయన చెప్పారు. గిరిజన సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలపై వారణాసిలో నిర్వహించిన పోటీ కార్యక్రమంలో తమ కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నట్టు ఆయన తెలిపారు. వక్తృత్వ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని, సంస్కృతి, సంప్రదాయాల పోటీలో తృతీయ స్థానాన్ని సంపాదించారన్నారు. వారణాసిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందినట్టు ఆయన చెప్పారు. ఈ మేరకు గిరిజన విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించిన విశాఖపట్నం ఎన్ వై కె ప్రతినిధి జి. మహేష్ కు విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఎన్ వై కె ప్రతినిధి ఆర్.లీలా ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.పుష్పరాజ్, పట్టాసి.చలపతిరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం. అనిత కుమారి, ఏ క్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కొండబాబు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతాంగం అప్రమత్తంగా ఉండండి

**కొయ్యూరు, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** తుఫాన్ బారి నుండి పండిన తమ పంటలను రక్షించుకునేందుకు వీలుగా మండల రైతాంగం అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి డి.ఉమాదేవి సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా రానున్న రెండు మూడు రోజుల్లో తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక లమేర ఏవో రైతాంగానికి పలు సూచనలు చేశారు. తుఫాన్ నేపథ్యంలో రైతాంగం అంతా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పండిన వరిచేలను వరి కోత నూర్పు యంత్రాల సాయంతో త్వరితగతిన భద్రపరుచుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు కోతలను వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. మండల వ్యాప్తంగా ఈ ఏడాది 5,100 ఎకరాల్లో వరి పంట సాగు అయిందని వాటిలో 3500 ఎకరాలు కోతకు సిద్ధంగా ఉన్నాయని వరిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరికుప్పలు తడవకుండా పరదాలతో కప్పాలని వరి గింజలు మొలక రాకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై చల్లాలని ఏవో ఉమాదేవి సూచించారు. ఒకవేళ వరికుప్పలు తడిసినట్లయితే తుఫాన్ అనంతరం ఆరబెట్టుకునేందుకు వీలుగా పరదాలు తార్పలిన్ లను రైతాంగం అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు.

## దొండపూడి వద్ద రోడ్డుపై గోతులను పూడ్పించిన ఎస్సై లక్ష్మణరావు



**రావికమతం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** ప్రమాదాలకు కారణమవుతున్న దొండపూడి వద్ద రోడ్డుపైన ఏర్పడ్డ భారీ గోతులను కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు తన సొంత నిధులతో శనివారం కప్పించారు. వడ్డాది నుంచి కొత్తకోట వెళ్లే బిఎన్ రోడ్లో దొండపూడి గ్రామం పొడుగునా భారీ గోతులు ఏర్పడ్డాయి ఈ రహదారుల ప్రయాణం చేసే ద్విచక్ర వాహనాల దారులు ఈ గోతుల్లో పడి గాయలు కు గురవుతున్నారు రాత్రి వేళలో, వర్షం కురిసిన సమయంలో ఈ గో తులు కనబ డక ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయి. వీటి నివారణకు రోడ్డు అభివృద్ధి చేస్తున్న కాంట్రాక్టర్ తో పలు పర్యాయాలు ఎస్సై సంప్రదింపులు జరిపినప్పటికీ స్పందించలేదు దీంతో ఎస్సై సొంత నిధులతో క్వారీ రబ్బీష్ తో గోతులను పూడ్పించారు.

## అందుబాటులోకి టాటా సాల్ట్ అయోడైజ్డ్ ఉప్పు

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** టాటా సాల్ట్ మరింత గొప్ప నమ్మకంతో, దాని విలువైన వినియోగదారుల శ్రేయస్సు కోసం దాని స్థిరమైన అంకితభావాన్ని పునరుద్ధరించింది. టాటా సాల్ట్ ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం అధిక - నాణ్యత, అయోడైజ్డ్ ఉప్పును అందించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రాంతంలోనే కాకుండా భారతదేశం అంతటా శుద్ధీకరణ, నాణ్యతకు బెంచ్‌మార్క్‌గా నిలిచిన టాటా సాల్ట్, ప్రయోగశాల పరీక్ష ద్వారా ధృవీకరించబడి నట్లుగా, దేశవ్యాప్తంగా 100 ఉప్పులలో అత్యున్నతంగా శుద్ధి చేయబడిన సాల్ట్ గా ఉద్భవించింది. పరిశ్రమలో అగ్రగామిగా, టాటా సాల్ట్ దేశం యొక్క శ్రేయస్సు పట్ల తమ నిబద్ధతకు గర్విస్తుంది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్- ఇండియా, ప్రెసిడెంట్ దీపికా భాన్ మాట్లాడుతూ, "భారతదేశం యొక్క అయోడైజేషన్ ప్రయాణానికి మార్గదర్శకుడిగా, టాటా సాల్ట్ అయోడిన్ లోపంపై దేశం యొక్క పోరాటంలో కీలక పాత్ర పోషించింది. ఈ బ్రాండ్ భారతదేశంలో అయోడైజేషన్ ఉద్యమంలో ముందంజలో ఉంది, అయోడిన్-సంబంధిత లోపాలు, గాయిటర్, క్రెటినిజం మరియు సంబంధిత సమస్యలను నిర్మూలించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఇటీవలి కాలంలో, భారతదేశంలో అయోడైజేషన్ ఉప్పు గురించి చర్చలు జరుగుతున్నాయి. టాటా సాల్ట్ మానసిక వికాసానికి, ముఖ్యంగా పిల్లలలో అయోడిన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనుకుంటోందన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చెయ్యండి



**పాయకరావుపేట డిసెంబర్ 2 మేజర్ న్యూస్:** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పాయకరావుపేట రానున్న సందర్భంగా టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి మండస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యువగళం పాదయాత్రకు సంబంధించిన విషయాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, యాళ్ళ వరహాల బాబు,పల్లా విలియం కేరీ,కంకిపాటి వెంకటేశ్వరరావు,మల్లపురెడ్డి రమాకుమారి,చిక్కాల శ్రీనివాసరావు, బత్తిన అచ్చిరాజు, వేములపూడి అప్పారావు,గుల్లా నాగరాజు,బోడపాటి శ్రీను, చిరుకూరి పేర్రాజు,ఆది తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల రైతులకు తుఫాను హెచ్చరిక



**వి మాడుగుల, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల తుఫాన్ వచ్చే ప్రమాదం ఉన్నందున వరి పంట కోతకు వచ్చిన రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావుశనివారం తెలిపారు. మండలంలోని ఎం.కె వల్లాపురం గ్రామంలో కోతకు వచ్చిన వరపంటను సందర్శించి రైతులతో మాట్లాడారు. వరి పంట గింజ గట్టిబడి కోతకు సిద్దముగా వున్నట్లయితే సత్వరమే వరికోత యంత్రన్ని ఉపయోగించి కోత కోసి ,వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతములో వర్షమునకు తడవకుండా ఆరబెట్టుకోవడం ,తగినన్ని టార్పలిన్ ,పాలిథిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం ,తుఫాను వెలిసిన తరువాత ఆ ధాన్యమునుఆరబెట్టుకునేవిధముగాచూసుకోవాలన్నారు .వరి పంట కోసి పనలు చేనులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి కుప్పలు పోసి పంటను వర్షములు నుండి తడవకుండా చూడవలెనని, తడిసిన పనలలో మొలకలు రాకుండ 5% ఉప్పు ద్రావణన్ని పిచికారీ చేసి ధాన్యం మొలకతకుండా జాగ్రత్తపడవలెనని రైతుంగానికి పలు సూచనలు చేశారు.

## వికసిత భారత సంకల్పయాత్ర




**వి మాడుగుల, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:** జాలంపల్లిలో శనివారం భారత సంకల్పయాత్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రధానమంత్రి పథకాలు వివరించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రధానమంత్రి ఇస్తున్న పథకాలను సద్వినీ యోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఏప్రిల్ మే ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పనులుకల్పిస్తూ కూలీలు వలస పోకుండా మన ఊర్లోనే పనులు కల్పిస్తున్నారని ఎంతో ఉపయోగపడుతున్నాయని ఆమె కొనియాడారు .అన్ని శాఖ అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి కిమిడి రమణమ్మ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గనుతురి శ్రీహరి పడాలచిన్ని, డాక్టర్ మాలవ నాయుడు, ఎన్నారై ఎన్ ఆర్ జి ఎస్ ఏ పి యం ఐసిడిఎస్ సూపర్వైజర్ సి హెచ్ ఓ వసంత, పంచాయతీ సెక్రెటరీ జగన్నాధ రావు, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం అనంతలక్ష్మి ,సిఏ బోర అప్పలనాయుడు ,సచివాలయం సిబ్బంది అంగన్వాడీ ,టీచర్స్, ఆశ వర్కర్లు, వాలంటీర్స్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయిపై విద్యార్థులకు అవగాహన



**దుంబ్రిగుడ డిసెంబర్ 2, మేజర్‌న్యూస్ :** అల్లూరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు అరకు ఎక్స్చేంజ్ శాఖ, దుంబ్రిగూడ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, నాటు సారా వల్ల కలిగే అనర్ధాలపై శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ గణపతి బాబు మాట్లాడుతూ గిరిజనులు గంజాయి సాగు చేయడం లేక గంజాయి వ్యాపారస్తులు ఇచ్చే డబ్బులకు ఆశపడి రవాణా చేయవద్దన్నారు. రవాణా చేసి దొరికితే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని చెప్పారు. గంజాయి పంట వల్ల కలిగే అనర్ధాలను, గంజాయితో పట్టుకుంటే ఎన్ని రోజులు శిక్ష పడుతుంది. పట్టుబడిన తర్వాత పోలీసులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారనే దానిపై వివరించారు. అనంతరం దుంబ్రిగూడ ఎస్సై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి మత్తు పదార్థాలు ఉపయోగించి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని, అటువంటి అలవాటులకు దూరంగా ఉండాలని తమ తమ గ్రామాల్లో నాటుసార విక్రయాలు జరగకుండా అవగాహన కల్పించాలన్నారు. గంజాయి, నాటుసారా విక్రయాలపై 14500, 9381123100 టోల్ ఫ్రీ నెంబరును సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది విద్యార్థినీ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాలీబాల్ కిట్లు పంపిణీ

**దుంబ్రిగుడ డిసెంబర్ 2, మేజర్‌న్యూస్ :** మండల పోలీస్ స్టేషన్ లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారము ఎస్సై సంతోష్ కుమార్ వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనలకు దూరంగా ఉండాలని, క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలన్నారు. యువతకు ఆదర్శంగా భవిష్యత్తు పునాదిగా మార్గ నిర్దేశం చేసేలా ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఆటల పోటీలు



**పాయకరావుపేట డిసెంబర్ 2 మేజర్ న్యూస్:** ఈ నెల 21వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు,అలాగే మరల రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే అంశం పై వ్యాసరచన పోటీలు,అలాగే ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలు వారు ఈ ఆటల పోటీల్లో పాల్గొనడానికి అర్హులని బయటి వారికి ప్రవేశం లేదని తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ తీసుకొని రావాలని,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. వాలీబాల్ పోటీలలో విజేతలకు మొదటి బహుమతిగా 30 వేల రూపాయలు,రెండవ బహుమతిగా 20వేల రూపాయలు,అలాగే కబడ్డీ,లైట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి 25 వేలు,రెండో బహుమతిగా 15వేల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే సీఎం జగన్ పుట్టినరోజు నాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మాజీ మండల అధ్యక్షుడు దనిశెట్టి బాబురావు,మండల కో ఆప్షన్ మెంబర్ కాదా రామకృష్ణ,వైకాపా టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డీ.నానాజీ,తోట జమీల్,సీనియర్ బీసీ నాయకుడు కేశనకుర్తి సత్తిబాబు,వార్డ్ మెంబర్ పల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లి వైఎంవిఏ హాల్ లో లాఫింగ్ క్లబ్ వినోద కార్యక్రమాలు

**అనకాపల్లి, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** :అనకాపల్లి వైఎంవిఏ శ్రీధరాల వెంకటరమణ మెమోరియల్ హాల్ లో ఈనెల 3 న లాఫింగ్ క్లబ్ వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లాఫింగ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దాడి వాసు, బొడ్డేడ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల మొదటి ఆదివారం లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో హాస్య వల్లరి వినోద కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లాఫింగ్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ప్రముఖ సినీ నటులు దాడి త్రినాధస్వామి ( ఎఫ్ఎం బాబాయ్), దహనం, దర్టీ ఫెలో,చందమామ రావే, దర్శకుడు ఆదారి మూర్తి హాజరు కానున్నరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల ముఖ్య ప్రోత్సాహకులు ప్రముఖ హెూమియోపతి వైద్యులు డాక్టర్ బుద్ధ శశిధర్ కి ఆత్మీయ అభినందన జరుగునని వాసు,మురళి చెప్పారు. అనంతరం అనకాపల్లి లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జి. వీరేంద్రనాథ్ దర్శకత్వంలో బాల నటులు ఆకుల మౌళీవర్ధన్,ఆకుల రోషన్ బాబు ఓ మనిషి నిన్ను నువ్వు చూసుకో,కామెడీ షో అనకాపల్లి మిమిక్రీ కళాకారుడు శ్రీకృష్ణ చే నవ్వులే నవ్వులు పి.ఎమ్. రావు చే రంగమార్తాండ కార్యక్రమంలో



జరుగునన్నారు. కావున హాస్య ప్రియు లందరూ విధిగా హాజరు కావాలని వాసు మురళి కోరుతున్నారు.

## ఘనంగా బాలాజీతోట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు



**అనకాపల్లి, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** గాజువాక వాంబే కాలనీ బాలాజీ తోట ప్రాంతంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త, ముత్యాల ఇండస్ట్రీస్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వర రావు (ఎంవిఆర్) చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీక మాసం పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.వి.ఆర్, అయన తనయులు ముత్యాల సతీష్ బాబులు ఈ కార్యక్రమానికి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచారు. వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ అన్నసమారాధన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంవిఆర్ , సతీష్ బాబు (సంజు బాబు) లను కమిటీ ప్రతినిధులు పూలమాల వేసి, శాలువా కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ మంజుల తో పాటు ఎంవిఆర్ యువసేన సభ్యులు,సంజూబాబు టీం సభ్యులు,కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికలతో ఆన్‌లైన్ వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు

## డీఇవో మురారి వెంకటలక్ష్మమ్మ

**అనకాపల్లి, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** ఆధునిక సాంకేతికతల వల్ల ఆన్‌లైన్ వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారిణి (డీఇవో) మురారి వెంకటలక్ష్మమ్మ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో జన శిక్షణా సంస్థాన్ సహకారంతో టైలరింగ్, బ్యూటీషియన్ (బ్యూటీ కేర్), కంప్యూటర్ ఉచిత తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతికతల ద్వారా ప్రయోజనాలను అందిపుచ్చుకోవడం ఎంత అవసరమో, మోసాలకు చిక్కకుండా జాగ్రత్తపడటమూ అంతే కీలకమని, అందుకు కంప్యూటర్ అక్షరాస్యత ఎంతో అవసరమన్నారు. మహిళలు, గ్రామీణుల్లో డిజిటల్ అక్షరాస్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణా తరగతులను డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి 'ప్రధానమంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరతా అభియాన్' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించేందుకు టైలరింగ్, బ్యూటీషియన్ (బ్యూటీ కేర్), కంప్యూటర్ ఉచిత శిక్షణా తరగతులు దోహదపడతాయన్నారు. జన శిక్షణా సంస్థాన్ (జెఎస్ఎస్) ఛైర్మన్ సీ.ఏ. రామరాజు మాట్లాడుతూ శిక్షణా కాలంలో స్టేషనరీ, మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి రోజూ మూడు గంటలు శిక్షణ నైపుణ్యాన్ని నేర్పిస్తామన్నారు. శిక్షణలో నైపుణ్యం సాధించిన



అభ్యర్థులకు సర్టిఫికేట్లు కూడా జారీ చేస్తామమని ఆయన చెప్పారు. శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలు మనుషుల చేతుల్లోంచి జారిపోయి యాంత్రీకరణ దిశగా వెళతాయని, కొత్తగా 9.7 కోట్ల ఉద్యోగాలు వస్తాయని ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) అంచనా వేసిందని కాబట్టి ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. సమావేశంలో జె.ఎస్.ఎస్.డైరెక్టర్ కె.నాయుడు, గ్రంథాలయ మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), ఉపాధ్యక్షులు కె.జగ్గారావు, బొడ్డేడ జగ్గఅప్పారావు, కర్రి శివన్నారాయణ, టైలరింగ్ శిక్షకురాలు రాపేటి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం గతంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికేట్లును డీఇవో వెంకటలక్ష్మమ్మ అందజేశారు.

## సహజ వనరుల దోపిడీపై నిమ్మకు నీరెత్తని పాలకులు, అధికారులు.

**లజిల్లాలో గ్రావెల్ అక్రమ తవ్వకాలపై జ్యుడిషయల్ విచారణ చేయాలి.**

**- బుద్ధ నాగజగదీశ్ డిమాండ్**

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్: అధికార ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న అక్రమ, అనధికారిక గ్రావెల్ తవ్వకాలపై తక్షణమే జ్యూడిషయల్ ఎంక్వయిరీ చేయించాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి మండలంలో గల శంకరం పంచాయతీ పరిధిలోని కొండ సర్వే నెంబరు 56లో జరుగుతున్న కొండ తవ్వకాలను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సహజ వనరుల దోపిడీ వెనుక అధికార పక్షం నేతలున్నారని, అందుకు అధికారులు అండగా నిలిచారని ఆయన ఆరోపించారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో సహజ వనరుల దోపిడీ జరుగుతోందని, అయినా పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలో అనకాపల్లి, కశింకోట తదితర మండలాల్లో గత నాలుగున్నరేళ్లుగా ఇసుక, మట్టి, గ్రావెల్, గ్రానైట్ కొండలు వంటి సహజ వనరులను దోపిడీ చేస్తున్న భాగోతాలు ప్రసార మాధ్యమాల్లో కథనాలు వెలువడుతున్నా అధికారయంత్రాంగం మొద్దునిద్రలో ఉండడం సిగ్గుచేటన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో గడిచిన 15 రోజులుగా కొండ సర్వే నెంబర్ 56లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈ తవ్వకాలకు ప్రభుత్వానుమతులు



లేవన్నారు. కొండ తవ్వకం భారీ యంత్రాలతో జరుగుతున్న సంబంధిత అధికార యంత్రాంగంపట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని నాగ జగదీష్ ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో అటు ప్రభుత్వ ఆస్తులకు ఇటు ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆయన దుయ్యబట్టారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న దోపిడీదారులపై వాళ్లకు అండగా నిలుస్తున్న పాలకులపై క్రిమినల్ కేసులు తక్షణమే నమోదు చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్శన కార్యమ్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కరణం సన్యాసిరావు, కర్రి శ్రీనివాసరావు, బొట్ట రమణాజీ, జనపరెడ్డి గణేష్, కోట్ని రామకృష్ణ, కొణతాల శ్రీనివాసరావు, విల్లూరి రమణబాబు, మళ్ల శివన్నారాయణ, దాడి వేణు ఉన్నారు.

## వినియోగదారుల క్లబ్‌ల ద్వారా 'హక్కులు'పై అవగాహన కల్పించాలి

## కాండ్రేగుల వెంకటరమణ

పరవాడ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ కన్స్యూమర్ క్లబ్‌ల ద్వారా వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నాయుడుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'విద్యార్థులు%--%వినియోగదారుల రక్షణ చట్టం'పై జరిగిన అవగాహన సదస్సునువ్ శనివారం నిర్వహించారు. సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఫీజులతో సంబంధం లేకుండా నచ్చిన విద్యా సంస్థలో విద్యార్థులు చేరవచ్చని, ఏదైనా విద్యా సంస్థ అభ్యంతరం తెలిపితే వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రశీదు తీసుకోవాలని తెలిపారు. మోసపోయిన వినియోగదారులు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915 లేదా ఏపీ ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ నంబర్ 1967లకు ఫిర్యాదు చేయాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల క్లబ్‌లు ప్రాధాన్యత, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత,




తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, ఆన్‌లైన్ కన్స్యూమర్స్, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయోజనాలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని అన్ని విద్యా సంస్థల్లో వినియోగదారుల హక్కుల రక్షణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటసురేష్, కన్స్యూమర్ క్లబ్ అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు మళ్ల కోటేశ్వరరావు, వినియోగదారుల చట్టం ఉద్యమకర్తలు సామోజు శ్రీను, వడ్లపూడి ముత్యాలు, వడ్లపూడి అప్పలరాజు పాల్గొన్నారు.

# సూర్య అనకాపల్లి-అల్లూరి

## కేంద్రంలో కొత్త పార్టీ ఆఫీసును ప్రారంభించిన చింతకాయల అయ్యన్న పాత్రుడు



**నాతవరం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** నాతవరం మండల. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరాల జగన్ పాదంలో ప్రజల భారంగా మారిపోయారని ఆగే ఉద్యోగస్తులు, యువతని కూడా మోసం చేశాడని ఆయన అన్నారు. అలాగే ఎన్నికల ముందు సిపిఎస్ రద్దు చేస్తానని సీఎం జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అలాగే చింతకాయల విజయ్ మాట్లాడుతూ మద్యపానం నిషేధం చేస్తానని జగన్ ఆడవాళ్ళని మోసం చేశారని, అలాగే టిడిపి కార్యకర్తల పై దాడి చేసిన వైఎస్ఆర్ సీపీ నాయకులను ఎవరిని వదిలిపెట్టనని హెచ్చరించారు. నాతవరం టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక వైసిపి నాయకులు చేసిన అభివృద్ధి ఏమిటి అని, రోడ్లు రిపేర్ కూడా చేయించలేకపోయారని, తాండవ గేట్ల లీకులు కూడా అరికట్టలేకపోయారని ప్రశ్నించారు. మండల పార్టీ ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, పారుపల్లి కొండబాబు, సీతారామమూర్తి, విజయకుమార్, కాశపు నూకరాజు అప్పన విజయ్, మండల నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు,

## 17న అనకాపల్లిలో మిస్టర్ ఆంధ్రా-2023

## రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు




**అనకాపల్లి, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గవరపాలెంలోని రైతు భారతి ప్రాంగణంలో రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్, ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17 న సాయంత్రం మిస్టర్ ఆంధ్రా%--%2023 రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ కోరారు. స్థానిక గవరపాలెం రైతు భారతి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశం జరిగింది . తొలుత పోటీలకు సంబంధించిన పోస్టర్స్ ను రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ మొదటి నుంచి కళలకు, క్రీడలకు నిలయంగా ఉన్న అనకాపల్లిలో మరొక మంచి ఈవెంట్ నిర్వహించడం పై క్రీడాకారులంతా తిలకించేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నారన్నారు. మిస్టర్ ఆంధ్రా%--%2023 పోటీల్లో తెలుగు రాష్ట్రాల్లో క్రీడాకారులంతా పాల్గొనాలని, వారికి అవసరమైన సౌకర్యాలు, సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పోటీలు తిలకించేందుకు క్రీడాకారు లందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే తెలుగు రాష్ట్రాల్లో అన్ని బాడీ బిల్డింగ్ అసోషియేషన్ సభ్యులు ఈ పోటీలకు హాజరై తెలుగువారి పేరు ప్రఖ్యాతులు ఇనుమడింప జేయాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విన్నర్‌కు 25వేల రూపాయల ప్రైజ్‌మనీ, సర్టిఫికేట్, మెమెంటో మరియు రన్నర్‌కు 10వేల రూపాయల ప్రైజ్‌మనీ, సర్టిఫికేట్, మెమెంటో అందిస్తారన్నారు. అలాగే పోటీల్లో పాల్గొన్న వారందరికీ గౌరవప్రదంగా సత్కారంచేసి సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేస్తారన్నారు. ఈ పోటీలు నిర్వహిస్తున్న అనకాపల్లి బాడి బిల్డర్స్ అండ్ ఫిట్‌నెస్ అసోషియేషన్ ప్రెసిడెంట్ అమరపల్లి కృష్ణాజీ, సెక్రటరీ సిలపరశెట్టి బాబీ, కోశాధికారి మళ్ల రామచంద్రరావు, అసోషియేషన్ కార్యవర్గం మరియు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని రత్నాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్లు కాండ్రేగుల అజయ్, కింతాడ శ్రీరాం, జి.వెంకట్, జాయింట్ సెక్రటరీలు కరణం చినబాబు, బుద్ధ అప్పలనాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎన్‌పీ చంద్రశేఖర్, కె.నరేంద్ర, మెంబర్లు దొండా వెంకటరమణ, జె.శ్రీను, ఆళ్ల ప్రసాద్, ఉగ్గిన శ్రీను, బి.రామకోటి, వి.శివసాయి, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియాతో విద్యార్థిని మృతి

**జి మాడుగుల, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్ :** సైకిల్ సెల్ ఎనీమియా టి బాధపడుతున్న మూడవ తరగతి చదివే విద్యార్థిని శుక్రవారం సకలం లో వైద్యం అందక మృతి చెందింది. మండలంలో భీరం గ్రామానికి చెందిన బట్టి సాహితీ ప్రియ కు సీకిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉంది. ఈమెకు ప్రభుత్వం నుండి కూడా నెలకు పది వెలు రూపాయలు పెన్షన్ అందుతుంది. సాహితీ ప్రియకు గురు వారం తీవ్రంగా నొప్పి రావడంతో తల్లి నాగమణి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పాప పరిస్తితి విషమించింది వైజాగ్ కేజీహెచ్ కు తీసుకెళ్ళమని చెప్పిన వైద్యులు సకాలంలో అబులెన్స్ ఏర్పాటు చేయలేదని, ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూడాల్సి వచ్చిందని, వైజాగ్ తీసుకెళ్తున్న సమయంలో మర్గ మధ్యంలో సాహితీ మృతి చెందిందని మృతుని తండ్రి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సాహితి వైజాగ్ తీసుకు వెళ్ళాలని సూచించిన వైద్యులు సకాలంలో అంబులెన్స్ ఏర్పాటు చేయలేదని సకాలంలో వైద్యం అందించి ఉంటే తన కూతురు బ్రతికి ఉండేదని నారాయణ ఆరభించారు. సాహితి మానవ వార్త విన్న యుటిఎఫ్ నాయకులు బీరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరుమతి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మృతుని కుటుంబానికి ప్రమార్శించి దహన ఖర్చులకు నిమిత్తం కొంత నగదును సహాయం చేశారు

## వారోత్సవాలు నేపథ్యంలో ముమ్మర తనిఖీలు



**జి మాడుగుల, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్ :** .భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2 నుండి 8 వరకు మావోయిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలో సిఐ రమేష్ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలో నుండి వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను ప్రశ్నించి విడిచిపెట్టారు. వారోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టిగా ఏర్పాటు చేసినట్లు ఎవరు సహకరించవద్దని వారిని సహకరించి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ కోరారు

# మిరియాల రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

## పది వేల టన్నుల శ్రేష్ఠమైన నల్లమిరియాలు ఉత్పత్తి

## స్పైసెస్ బోర్డును బలోపేతం చేయాలి

## గిరిజనుల ఆర్థిక భద్రతకు తోడ్పాటు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**పాడేరు, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** మిరియాలు సాగు చేస్తున్న గిరిజన రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. సేంద్రీయ పద్దతిలో ఏజెన్సీలో శ్రేష్టమైన నల్ల మిరియాలను గిరిజనులు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన రైతుల ఆదాయం పెంచి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్పైసెస్ బోర్డు అధికారులుతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి శనివారం వర్చువల్ విధానంలో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదుపాయాలు లేవని అన్నారు. ఆ దిశగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతంలో సుగంధ ద్రవ్యాల సాగుకు పెట్టుబడులు పెడితే రైతులకు ఆదాయం పెరిగి, రైతులకు ఆర్థిక భద్రత పెరుగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో మిరియాలకు మంచి ధరలు పలుకుతున్నాయని, గిరిజన రైతులు కిలోకు నాలుగైదు వందలు రూపాయలు మాత్రమే పొందుతున్నారని అన్నారు. కాఫీ, మిరియాలు క్రయ, విక్రయాలు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి గ్రామ వ్యవసాయ, ఉద్యాన వన సహాయకులకు అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఐదు కేజీ పళ్లుకు ఒక కేజీ పార్చిమెంట్ వస్తుందన్నారు. మిరియాల వలన రైతులకు మంచి ఆదాయం పొందుతున్నారని చెప్పారు. కాఫీ 35 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారని పేర్కొన్నారు. అంతర పంటగా సాగు చేస్తున్న మిరియాలు సరాసరి 10 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందన్నారు. స్పైసెస్ బోర్డు సహాయ సంచాలకలు కులదీప్ రాయ్, విజీష్న మాట్లాడుతూ ఎస్ టి డి ఎఫ్ ప్రాజెక్టులో భాగంగా కాఫీ, మిరియాల రైతులకు ఉపయోగ పడే విధంగా అల్యూమినియం నిచ్చెనలు, మిరియాల నూర్పిడి యంత్రాలు పంపిణీ చేసామన్నారు. గిరిజన రైతులకు 20 వేల మిరియాల మొక్కలు, టార్పాలిన్లు అందజేసామన్నారు. పాడేరు డివిజన్లో స్పైసెబ్ బోర్డును బలోపేతం చేస్తామన్నారు. మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్ .నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర స్థాయి అధికారి బొడ్డు కళ్యాణి, కాఫీ బోర్డు ఉప సంచాలకులు రమేష్, స్పైసెస్ బోర్డు సహాయ సంచాలకులు విజీష, ఆహార, వ్యవసాయ సంస్థ నేషనల్ ప్రాజెక్టు మేనేజర్ వినియ్ సింగ్, డిపిఎం భాస్కరరావు, ఎగుమతి, దిగుమతి వాణ్య వేత్తలు, ఎస్టీడిఎఫ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్టీలు ప్లాంట్ శివాలయానికి బయట భక్తులకు అనుమతి



**గాజువాక, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** పవిత్రమైన కార్తీక మాసం 3, 4 సోమవారలకు స్టీలు ప్లాంట్ బిసి గేటు లోపల ఉన్న పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి బయట నిర్వాసిత గ్రామాల నుంచి భక్తులకు మెయిన్ గేటు, బిసి గేటు ద్వారా ప్రవేశానికి ఉక్కు యాజమాన్యం షరతులు తో కూడిన అనుమతిని ఇచ్చిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం స్టీలు ప్లాంట్ జిఎం (హెచ్ ఆర్ ) కె సంజీవ రావు కార్యాలయం లో ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతు బయట నుంచి వచ్చే భక్తులు ఒరిజినల్ ఆధార్ కార్డు తో పాటు ఒక జీరాక్స్ కాపీ తమ వెంట తీసుకుని రావాలని, దానిపై ఉక్కు ఉద్యోగి సంతకం చేయించుకొని బిసి గేటు, మెయిన్ గేటు వద్ద ఉన్న సిఐఎస్ఎఫ్ సిబ్బంది కి ఇస్తే ప్లాంట్ లోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. ఉక్కు ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ మెడికల్ పుస్తకాలు తో సిఐఎస్ఎఫ్ సిబ్బంది అనుమతిస్తారని అన్నారు. ఉక్కు నిర్వాసితుల ఆరాధ్య దైవం, మహా శివుని దర్శనం కు మాత్రమే ఉక్కు యాజమాన్యం అనుమతిని ఇచ్చిందని ప్లాంట్ లోపల విభాగల సందర్శనకు ఎటువంటి అనుమతి లేదని, భక్తులు సిఐఎస్ఎఫ్ సిబ్బంది కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటి సభ్యులు భద్రు నాయక్, యేల్లేటి శ్రీనివాస రావు,సిహెచ్ సురేంద్ర, ఎస్ జికే వర్మ, కనక రెడ్డి, నాగభూషణం, శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడుతు స్టీలు ప్లాంట్ లోపల కొలువైన అతి పురాతనమైన శివాలయ దర్శనం కు బయట నుండి వచ్చే భక్తులకు అనుమతి ఇచ్చినందుకు ఉక్కు యాజమాన్యం కు ధన్యవాదములు తెలిపారు.

# విశాఖలో ఘనంగా గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**ఎంవిపి కాలనీ.డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** టిడిపి నాయకులు విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం విశాఖపట్నం లోని ప్రముఖ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రముఖ రాజకీయ నాయకులు బండారు సత్యనారాయన విష్ణు కుమార్ రాజు, సన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీకాంత్ జాస్తి లతో పాటు ప్రముఖ అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారులు రాస్ టేలర్, జెస్సీ రైడర్ జోనాథన్ బోథా అశోక్ దిండా పవన్ నేగి, మైఖేల్ బెవన్ తదితరులు పాల్గొని అయన కు శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారం కోల్పోతామని వైసిపి కి భయం

**విశాఖపట్నం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** రాబోయే ఎన్నికలలో జనసేన టిడిపి కూటమి ఖచ్చితంగా విజయం సాధిస్తుందనే భయంతో అధికార వైసిపి కొట్టుమిట్టాడుతోందని .. శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కాకినాడ రూరల్ తిమ్మాపురం యార్లగడ్డ గార్డెన్స్ లో భేటీ అయ్యారు. అధికార వైసిపి వలంటీర్ల సహాయంతో ఓట్లను తొలగించిందన్నారు. ఇదేవిధంగా తన ఓటును కూడా తొలగించారని ప్రస్తావించారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.మల్లికార్జున కు ఫిర్యాదు చేస్తే .. ఈ ఆర్ వో రామ్మోహన రావు స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఫారం 7 ద్వారా ఓటు గల్లంతు కాలేదని.. కేవలం గరుడా యాప్ కారణంగా ఓట్లు గల్లంతయ్యాయని స్పష్టం చేశారన్నారు. ఒకవేళ అదే గనుక నిజమైతే .. ఆ ఓట్లన్నిటిని మళ్లీ పునరుద్ధరించాలని, అసలు గరుడ యాప్ అంటే ఏమిటి? ఎవరు ఎప్పుడు ప్రారంభించారు? దాని ఉద్దేశం ఏమిటి ఇప్పటివరకు రాష్ట్రంలో ఎన్ని ఓట్లు గల్లంతయ్యాయి తదితర అన్ని వివరాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. 215 రోజులు యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ తో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో 175 కు 175 నియోజకవర్గాలలోను జనసేన టిడిపి కూటమి కచ్చితంగా విజయం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అంతకంతకు పెరిగిపోతుందని అయినప్పటికీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వైయస్ జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల మంది



మహిళలు అదృశ్యమైనప్పటికీ , ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపించారు. ప్రజలందరూ వైయస్ జగన్ ప్రభుత్వాన్ని రెండోసారి అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేయాలంటే అది కేవలం చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందని.. ప్రతి ఒక్కరూ జనసేన టిడిపి కూటమికి రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థిని విద్యార్థుల ఆహ్వాన వార్షికోత్సవము



**విశాఖపట్నం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** నగరంలో రామాటాకీస్ దగ్గర ఉన్న శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థులు డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఫ్రెషర్స్ డేని ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం లో భాగంగా సీనియర్ విద్యార్థులు చేసిన వినోద, సంగీత కార్యక్రమములు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కళాశాల విద్యార్థినులు అనుష, స్రవంతి వేడుకను ఆరంభించగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ టి.ఆర్.యస్. వర్మ, డైరెక్టర్ యస్. నారాయణ మూర్తి, ప్రెసిడెంట్ పి. సత్యన్నారయణ మరియు ప్రిన్సిపాల్ యల్. జ్యోత్స్న రెడ్డి వేదిక వద్ద జ్యోతిని వెలిగించి, వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. కరస్పాండెంట్ టి.ఆర్.ఎస్. వర్మ మాట్లాడుతూ మా కళాశాలలో అత్యుత్తమ అధ్యాపకులు, మౌళిక వసతులు ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తును అత్యుతమంగా తీర్చిదిద్దుతామన్నారు. విద్యార్థులు కళాశాలలో అన్ని సౌఖర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు మరియు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రిన్సిపాల్ యస్. నారాయణ మూర్తి మాట్లాడుతూ మా కళాశాల క్రీడలకు మద్దతు ఇస్తుందని మరియు విద్యార్థుల శారీరక ఎదుగుదలకు ఇండోర్ మరియు అవుట్ డోర్ క్రీడా సౌఖర్యాలను కలిగి ఉందని అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు, జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఆనందోత్సాహాల నడుమ ఘనంగ ఫ్రెషర్స్ డే వార్షికోత్సవం జరుపుకున్నారు.

# సహజ అభ్యుదయ కవి “ఆవంత్స”



**విశాఖపట్నం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** సహజ అభ్యుదయ కవిగా ఆవంత్స సోమసుందర్ నిలిచారని, తెలంగాణ ఉద్యమాన్ని కోస్తా ప్రాంతం నుండి సమర్థించి కవిత్వం వెలువరించిన నిష్పక్షపాత వ్యక్తిత్వం ఆయన సొంతం అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు అభ్యుదయ కవితా శిఖరం ఆవంత్స సోమసుందర్ శత జయంతి వత్సర సభ అరసం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో జరిగింది. ముందుగా అడపా రామకృష్ణ రచించిన దేశమేగతి బాగుపడునోయ్ కథల సంపుటిని వేదికపై ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షత వహించగా ఆచార్య డి వి సూర్యారావు, కిలారి గౌరినాయుడు, కె వి ఎస్ మూర్తి, వెలమల సిమ్మన్న సోమసుందర్ గురించి మాట్లాడుతూ వజ్రాయుధం’ నుండి ‘ఆమ్రపర్ణి’ వరకూ సుమారు ఆరున్నర దశాబ్దాల పాటు సోమసుందర్ చేసిన కవితాయానంలో సమాజ సంకుల సమరమే అన్ని కోణాల్లోనూ ప్రతిబింబిస్తుందని అభిప్రాయ పడ్డారు. జాతి చైతన్యాన్ని కవితా చైతన్యంగా సమర్ధవంతంగా చేసిన అభ్యుదయ కవిగా సోమసుందర్ నిలిచారని అభివర్ణించారు. కార్యక్రమంలో సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి, పి శ్యాంసుందర్, ఎస్ హనుమంతరావు, పి ఎ రాజు,మేడా మస్తాన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేయండి

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:** పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం పండుగల సీజన్ కావున నగర ప్రజలకు, వ్యాపారస్తులకు ఎటువంటి వ్యాపార నష్టం కలగకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆమె ఆదేశించారు. నగరంలో చాలాకాలంగా పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణకు నోచుకోకపోవడంతో వ్యాపారస్తులు, వినియోగదారులు చాలా అసౌకర్యానికి గురవుతున్నారని, వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. విస్తరణ పనులు లలో అడ్డంకులు, ఆటంకాలు ఏమైనా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే మాసం లో క్రిస్మస్ తరువాత సంక్రాంతి పండుగలు రానున్నందున, ఇటు వ్యాపారులకు, అటు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నప్పుడు ప్రజలకు వ్యాపారులకు కొన్ని ఇబ్బందులు కలుగుతున్నప్పటికి నగర అభివృద్దిలో భాగంగా సహకరించాలని నగర ప్రజలకు మేయర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులు చేయకపోవడంతో చాలా ఇబ్బందులకు గురి అయ్యామని, మీరు మేయర్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నగరంలో రోడ్లు కూడళ్ళ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి ఎంతో అభివృద్ధికి విశాఖ నగరం నోచుకున్నదని స్థానికులు, వ్యాపారులు మేయర్ కు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, ఏసీపీ వినయప్రసాద్, కార్య నిర్వాహక ఇంజనీరు సంతోషి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు సత్యనారాయణ, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలుకు ప్రత్యేక శిభిరం

## జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

**విశాఖపట్నం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్:**-విశాఖపట్నం జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేట్ ఉత్తర్వులను అనుసరించి, రాజ్య సభ్యుల శ్రీ.జి.వి.ఎల్.నరసింహరావు గారు, కెంద్ర ప్రభుత్వ రంగ సంస్థ %ూూా×వీ-జూ% వారి సౌజన్యముతో తూర్పు నియోజకవర్గము పరిధిలో 9 నుండి 13 వార్డులు, 15 నుండి 23 %డ% 28 వార్డులకు సంబంధించి తేది 04.12.2023 ఉ.గం.10.00 లకు జోన్-3 నందు గల స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నందు దివ్యాంగులకు ఉచిత ఉపకరణములైన... కృత్రిమ అవయవములు, వీల్ చైర్స్, మోటార్ సైకిల్స్, బ్లైండ్ స్టిక్స్ వినికిడి యంతరాలు మరియు మానసిక వికలాంగులకు కావలసిన కిట్స్ ఉచితముగా ఇవ్వటానికి దివ్యాంగుల కొరకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయడమైనదని జివిఎంసి కమీషనరు సిఎం.సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ శిభిరానికి వచ్చే దివ్యాంగులు తప్పని సరిగా సదరం సర్టిపికేట్, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డులకు సంబంధించి ధృవీకరించిన నకలు కాపీలు మరియు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను వెంట తీసుకొని రావలసిందిగా కమీషనరు తెలిపారు. అంతే కాకుండా`ఉశీఅవష ఖ=ా శ్రీఱఅ\% నందు వారి యొక్క పేరును ముందుగానే నమోదు చేసుకొని రిజిష్టర్ అయిన ధరఖాస్తు తో పాటు ఈ శిభిరానికి తీసుకొని రావలసిందిగా, ఈ సదవకాసాన్ని దివ్యాంగులు వినియోగించుకొవాలని కమీషనరు కోరారు.

# క్రైస్తవులంతా సీఎం జగన్‌ను మరువలేరు

**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్ :** క్రైస్తవులంతా సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మేళ్లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిషప్ యజ్జల బాలరాజు పిలుపునిచ్చారు. విశాఖ వన్ టౌన్ ఏరియా పాత పోస్ట్ ఆఫీస్ వద్దగల హెూలీ క్రైస్ట్ చర్చ్ లో బిషప్ ఎజ్జల బాలరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన బిషప్ యజ్జల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల మత ప్రాంతాలకతీతంగా సీఎం జగన్ ప్రజలకు సేవ చేస్తున్న విషయాన్ని తెలియపరిచారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పాస్టర్స్ గౌరవ వేతనం ఏపీలో ఇవ్వడం ముఖ్యమంత్రి క్రైస్తవులకు చేస్తున్న సేవగా అంతా గుర్తుంచుకోవాల్సిన అవసరముందన్నారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అత్యధికంగా అన్ని భాషల వారు అన్ని మతాలవారు జరుపుకునే పండుగ క్రిస్మస్ ఒకటేనని తెలియజేస్తూ, ఈ క్రిస్మస్ అంటేనే విశ్వంలో అందరూ జరుపుకునే పండుగని తెలియజేశారు. యేసుక్రీస్తు పుట్టుక ఈ ప్రపంచానికి ఒక సందేశాన్ని ఇచ్చిందని, ఏసుక్రీస్తు పుట్టుక ముందు తరాల వారిని క్రీస్తు పూర్వం వారిని ఏసుక్రీస్తు పుట్టిన తర్వాత పుట్టిన వారందరినీ క్రీస్తు శకంగా ప్రపంచ దేశాలు పరిగణిస్తున్నాయని తెలియజేశారు. ముందుగానే బైబిల్ లో చెప్పిన ప్రకారం ఏసుక్రీస్తు ఈ భూమి మీద జన్మించడం జరిగిందని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని ఆయన చెప్పిన మాటలు ఈ ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని, ఇతరులు చేసిన పాపముల కోసం ఆయన తన ప్రాణాన్ని అర్పించి మనందరికీ ముక్తిని కలిగించడం జరిగిందని తెలియజేశారు. మతం అనేది మనం దేవుని ఆరాధించే ఒక ప్రత్యేకమైన విధానమని, ఏ మతమైనా దేవుడిని వెతుకుకుంటూ వెళుతుందని కానీ క్రైస్తవ మతంలో మాత్రం దేవుడే మనుష్యులను వెతుకుతూ వచ్చారని తెలిపారు. అలాంటి విశిష్టత కలిగిన మతమే క్రైస్తవ మతం అని చెప్పారు. గత నాలుగున్నరేళ్లలో క్రైస్తవుల కోసం 400 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జెరూసలేం వెళ్లే యాత్రికులందరికీ సబ్సిడీ 60 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరొక విశిష్ట అతిధి వైయస్సార్సీపి నాయకులు యజ్జల ప్రేమ్ బాబు మాట్లాడుతూ క్రైస్తవ్యం అంటేనే లోకానికి ఎదురీత అని అలాంటి క్రైస్తవుడుగా పుట్టిన మనం ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని తెలియజేశారు. నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించమని యేసు క్రీస్తు చెప్పిన మాటలను మనందరం ఆచరించాలన్నారు. మరో అతిథి రెవరెండ్ నెల్సన్ బాబు మాట్లాడుతూ భక్తితో దేవుడిని ఆరాధిస్తేనే ముక్తిని పొందుతామని తెలిపారు. ముఖ్య ప్రసంగీకులుగా బిషప్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో క్రైస్తవ మిషనరీ డాక్టర్ విలియం కేరి క్రైస్తవ్యం పట్ల ఆయన భారత దేశంలో చేసిన సేవలను కొనియాడారు. మరణాన్ని జయించిన యేసు క్రీస్తును మనం నిజమైన భక్తి శ్రద్ధలతో ఆరాధించినట్లయితేనే ఇతరులకు మనం ఆదర్శవంతంగా ఉంటామన్నారు. అనంతరం సంఘ కాపరులకు నూతన వస్త్రాలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కార్యవర్గ సభ్యులు మరియు అధిక సంఖ్యలో క్రైస్తవ మత పెద్దలు క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నారు.

**హెూలీ క్రైస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ**



# తుఫాను హెచ్చరికపై అప్రమత్తంగా లేని మండల అధికారులు.



**పద్మనాభం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఆగ్నేయ దిశగా ఏర్పడిన తుఫానుపై మండల అధికారులు గ్రామీణ ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమయ్యారు. దీంతో రైతులు ఆంధోళన చెందుతున్నారు. అయితే ప్రస్తుతం పద్మనాభం, ఇసుకలపాలెం, వికాసఖానపాలెం, మద్ది, అనంతవరం, కృష్ణాపురం, పాండ్రంగి,రెడ్డిపల్లి, పొట్నూరు, కోరాడ, మునివానిపాలెం, సామయ్యవలస, గందవరం, బాందేవుపురం గ్రామాలలో వరిపంట కోతలు,నూర్పులు ముమ్మరంగా అవుతున్నాయి. శనివారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఆకాశమంతా మబ్బులు కమ్ముకోవడమే కాకుండా , ఈదురు గాలులు వేయడం, తుఫాను తీవ్రత ఎక్కువగా ఉంటుందని పలు ప్రసార మాద్యమాలలో వార్తలు రావడంతో రైతులు పొలాలలో పరగులు తీస్తున్నారు. కోసిన వరిపంటను గాలిదిబ్బలు వేయడం, నూర్పులు వేసిన ధాన్యంను పంట పొలాల నుండి ఇళ్లలకు తీసుకురావడంలో నిమగ్నమై ఉన్నారు. కొందరు రైతులు వరిపంట కోతలను నిలిపి వేసారు. అయితే ఈ తుఫాను విషయంపై మండల వ్యవసాయ, రెవిన్యు శాఖల అధికారులు గ్రామాలలో కానరావడం లేదని రైతులు మండిపడుతున్నారు. పంటలపై తమకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది చెప్పలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరమంతా కుటుంబం మొత్తం తినే తిండి గింజలను కాపాడుకోవడానికి రైతులు ముప్పు తిప్పలు పడుతున్నారు.

# వాడచీపురుపల్లి తూర్పులో ఎమ్మెల్యే అదీప్ రాజ్ కుటుంబ సభ్యుల భూ కబ్జా

## -సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

పరవాడ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:మండలం లో గల వాడచీపురుపల్లి తూర్పు రెవెన్యూలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందనీ సర్వే నెంబర్ 297లోని 11.97 ఎకరాల ప్రభుత్వ భూమి బడా బాబులైన ఎమ్మెల్యే కుటుంబం గుప్పిట్లో కి వెళ్ళిపోయిందనీ శనివారం వాడచీపురుపల్లి వెస్ట్ లో మట్టితో తవ్వకాలు చేస్తున్న ప్రాంతాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కె లోకనాథం, జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ పరిశీలించి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యదర్శి కె. లోకనాథం అందించిన వివరాల మేరకుసుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టితవ్వకాలు జరిపారని, దీంతో ఆ ప్రాంతం చేపల చెరువుల మాదిరిగా మారిపోయింది. ఈ భూములన్నీ పెద్ద పెద్ద లోతేన గుంతలతో దర్శనమిస్తోంది. ముఖ్యంగా ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ కుటుంబ సభ్యులకు చేపల చెరువులు ఉన్నాయి. ఆ చేపల చెరువులను ఆనుకొని ఈ ప్రభుత్వ భూమి ఉంది. దీంతో ఆ విలువైన భూమిపై అతని కళ్ళు పడ్డాయి. అంతే అధికార పార్టీ ఎమ్మెల్యే కావడం



పైగా పార్టీ కూడా అధికారంలో ఉండటంతో మాకు ఎదురే లేదు అన్న చందంగా అక్రమానికి దిగారనీ అన్నారు . రాత్రి సమయంలో ఈ మట్టిని తరలించి వందలాది లారీలతో తమ భూములను లెవెలింగ్ పనులు చేస్తూ రోడ్లు వేస్తున్న మైనింగ్ , రెవెన్యూశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఎం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రజాప్రతినిధిగా ఉన్న శాసనసభ్యులు ఈ రకంగా అవినీతికి పాల్పడటం భూ కబ్జాలకి గ్రాఫి ల్ మాఫియాకి ఈ మండలంలో అన్ని మట్టి తవ్వకాల్లోను ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని సిపిఎం నేతలు తెలిపారు దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రీన్ మొబిలిటీపై ఎస్ఎఐసిమోటార్, జెఎస్డబ్ల్యూ గ్రూప్ జాయింట్ వెంచర్

విశాఖపట్నం, డిసెంబర్ 1:ఎస్ఎఐసి మోటార్, జెఎస్ డబ్ల్యూ గ్రూప్ వ్యూహాత్మక జాయింట్ వెంచర్లోకి ప్రవేశించాయని మీడియా ప్రతినిధి తెలిపారు. భారతదేశంలో ఎంజి మోటార్ యొక్క ట్రాన్స్ఫర్మేషన్ వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంలో భాగంగా లండన్లోని ఎంజి కార్యాలయంలో వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్,ఎస్ఎఐసి, పార్త్ జిందాల్, జెఎస్డబ్లు గ్రూప్, షేర్ హెూల్డర్ ఒప్పందం, షేర్కొనుగోలు, షేర్ సబ్స్క్రిప్షన్ ఒప్పందంపై సంతకం చేశారన్నారు .ఎస్ఎఐసి మోటార్ జెఎస్డబ్ల్యూ గ్రూప్ ఆటోమొబైల్స్, కొత్త టెక్నాలజీ రంగంలో వనరులను ఒకచోట చేర్చడం ద్వారా వ్యూహాత్మక సినర్జీలను సృష్టిస్తాయని జాయింట్ వెంచర్ స్థానిక సోర్సింగ్ను పెంపొందించడం, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం గ్రీన్ మొబిలిటీపై దృష్టి సారించి విస్తృత శ్రేణి వాహనాలను పరిచయం చేయడం వంటి పలు కొత్త కార్యక్రమాలను కూడా చేపట్టనుందన్నారు ఎస్ఎఐసి భారతీయ వినియోగదారులపై అద్భుతమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడానికి అధునాతన సాంకేతికత ఉత్పత్తులతో జాయింట్ వెంచర్కు మద్దతునిస్తూనే ఉంటుందన్నారు వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్,ఎస్ఎఐసి మోటార్ మాట్లాడుతూ ఆటోమొబైల్ వ్యాపారం ఒక ప్రపంచ పరిశ్రమ, ఇతర సారూప్య పరిశ్రమల మాదిరిగానే, ప్రాప్యత సహకారం దాని ఆరోగ్యకరమైన వృద్ధికి కీలకమన్నారు జెఎస్డబ్ల్యూ గ్రూప్ నుండి పార్త్ జిందాల్ ప్రకారం, ఎస్ఎఐసి మోటార్ వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్రీన్ మొబిలిటీ సొల్యూషన్స్పై దృష్టి సారించి భారతదేశంలో ఎంజి మోటార్ కార్యకలాపాలను అభివృద్ధి చేయడం మరింత గొప్పగా మార్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుందన్నారు

# తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం**

**- ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సత్యనారాయణ వెల్లడి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామం లో పవిత్ర నాగావలి నదితీరమున వేం చేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం, కలియుగ ప్రత్యక్షదైవం, ఉత్త రాంధ్రలో చినతిరుపతిగా పేరుగాంచిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతా లకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటే శ్వర స్వామి మరియు పద్మా వతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా శ్రీ స్వామివారికి తలనీలాలు సమర్పించి తదుపరి పవిత్ర నాగావళి నదిలో స్నాన మాచరించి శ్రీ స్వామివారికి అభిషేకములు పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనంకి విచ్చేసిన భక్తులు యావన్మందికి అన్నసమా రాధన ఏర్పాటు చేశారు. అన్న సమారాధన కార్యక్రమం ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి దంపతులచే ఏర్పాటు చేయడం జరిగిందని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మర్రాపు సత్యనారా యణ, కార్యనిర్వా హణాధికారి వి వి సూర్యనా రాయణలు తెలిపారు. ఈకార్య క్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్యాడ సింహాచ లం నాయుడు, కుసు మూరు సాగర్, గౌరీ శంకర్ పాత్రో, దేవస్థానం సిబ్బంది మార్కొండ మురళి నాయుడు, మరిశర్ల బలరాము నాయుడు, గంట శ్రీధర్ నాయుడు, పోలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మురళీమోహన్ సేవలు అభినందనీయం

**- డిఐపిఆర్ఓ డి.రమేష్**



**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో ఫొటోగ్రాఫర్గా పనిచేసిన బి.మురళీమోహన్రావు చేసిన సేవలు అభినందనీయమని, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్ కొనియాడారు. జిల్లాలో ఫొటోగ్రాఫర్గా పనిచేస్తూ, ఎవిఎస్గా ఉద్యోగోన్నతి పొంది శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళ్తున్న మురళీమోహన్ను శాఖ కార్యాలయంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ రమేష్ మాట్లాడుతూ, మురళీమోహన్ విధి నిర్వహణలో ఎంతో అంకితభావాన్ని చూపించే వారని అన్నారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, విధి నిర్వహణ పట్ల చిత్తశుద్ధిని ప్రదర్శించేవారని అభినందించారు. నైపుణ్యాన్ని పెంచుకొని ఉద్యోగ జీవితంలో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. డివిజనల్ పిఆర్ఓ ఎస్.జానకమ్మ, జెఆర్ఇ మల్లేశ్వరరావు, పిఆర్ఓ మజ్జి వాసుదేవరావు, ఎవిఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ, మురళీమోహన్తో తమ అనుబంధాన్ని, ఆయన చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రావివలస నుంచి తోటపల్లి వరకు వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ

**- కాలి నడకతో వచ్చి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు**

**- ఖడ్గవలసలో భక్తులకు పాలు పంపిణ చేసిన' వడ్డి' కుటుంబీకులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** కార్తీక మాసం సంద ర్భంగా మండల పరిధిలోని రావివలస కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను భక్తులు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసంలో రావివలస గ్రామం నుంచి సుమారు 15 కిలో మీ టర్లు దూరంలో ఉన్న తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పెద్దఎత్తున భక్తులు తర లివచ్చి పల్లకి సేవను నిర్వ హిస్తున్నారు. ఈసందర్భంగా రాయవలస గ్రామం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ వస్తుందన్న విషయమును తెలుసుకున్న ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. పల్లకిసేవ ఖడ్గవలస జంక్షన్ కు వచ్చిన సమయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు వడ్డీ మహేశ్వరరావు,రాధ దంపతులు భక్తులకు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో తోటపల్లి ట్రస్ట్ బోర్డు చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, గుంట్రెడ్డి సత్యనా రాయణ, కళింగ వైశ్య సభ్యులు నారాయణశెట్టి నాని, బుడు మూరు సోమశేఖర్, వారణాసి నాగరాజు,వారణాసి కృష్ణ మూర్తి, వడ్డి సూర్యం,తదిత రులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి కి కృషి..

**- నగర మేయర్ వెంప డాపు విజయలక్ష్మి**



**విజయనగరం టౌన్, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** నగర అభివృద్ధితో పాటూ, సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సలహాలు సూచనలతో కృషి చేస్తున్నామని మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఈరోజు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో పొందుపరిచిన 46 అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ముందుగా పొందుపరిచిన అంశాలపై ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ చర్చించారు. అధికారులతో సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగర అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కౌన్సిల్ సభ్యులు సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. నగర సుందరీకరణకు, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయిస్తూ అవి సత్వరమే పనులు పూర్తయ్యే విధంగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ నగరంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో జరుగుతుందన్నారు. దీంతో ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. అయితే జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రతి అభివృద్ధి పని వద్దా పర్యవేక్షకులు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, బోనెల ధనలక్ష్మి, ఇన్చార్జి ఈఈ దక్షిణామూర్తి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు

**ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సత్యనా రాయణ, ఈవో సూర్యనారాయణలు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** ఉత్తరాంధ్రలో చినతిరు పతిగా ప్రసిద్ధ చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వ రస్వామి,మరి యు పద్మావతి అమ్మవారి ఆలయంలో శనివారం కోలాటం సాంస్కృతిక కార్యక్రమమును దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇచ్చాడా గ్రామ సమీపంలోని పట్టాయిదొరవలస గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ భక్త బృందంచే కోలాటం సాంస్కృ తిక కార్యక్రమం నిర్వహిం చారు. కార్తీక మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించు కునేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున దాతల సహకారంతో సాంస్కృ తిక కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ వెంకటే శ్వర స్వామి మరియు కోదండ రామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనారాయణ,కార్యనిర్వ హణ అధికారి వి వి సూర్యనా రాయణలు తెలి పారు. కార్తీకమాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి,మరియు పద్మావతి అమ్మవారి ఆలయా ల్లో ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజ కార్యక్ర మాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ మేరకు శనివారం కోలాటంను ఏర్పాటు చేశామన్నారు.

# తుఫాను పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- ఉద్దవోలులో రైతుభరోసా కేంద్రం పరిశీలించిన ఆర్డీవో హేమలత**

**- రైతులు వ్యవసాయ పనులు వాయిదా వేసుకోవాలి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** తుఫాను పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పార్వ తీపురం రెవిన్యూ డివిజ నల్ అధికారి కే హేమలత అన్నారు. మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామంలోని రైతు భరోసా కేంద్రమును శనివారం పరిశీలించారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రం సిబ్బంది, వ్యవసాయశాఖ అధికారులు తుఫానుపై రైతులను అప్రమ త్తం చేయాలని ఈ సందర్భంగా ఆర్డీవో పేర్కొన్నారు. పంటలను కాపాడుకొనుటకు రైతాంగాన్ని అప్రమత్తం చేయాలని వ్యవసా యశాఖను అదేశించారు. గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులను అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటికే కోసిన వరి పంట సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.తదితరులు పాల్గొన్నారు. తుఫాను తగ్గేంతవరకు రైతులు వ్యవసా య పనులను వాయిదా వేసు కోవాలని కోరారు అదే విధము గా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన గోనె సంచులను సిద్ధం చేశామ న్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు ధాన్య మును విక్రయించాలని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికా రిని రేగిడి విజయభారతి ఉన్నారు.

# గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**- ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు బాలింతలు విధిగా తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామములోని అంగన్వాడీ కేంద్రంలను శనివారం పరిశీ లించారు. ఈ సందర్భం గా గర్భిణీలు, బాలింతలకు మరియు పిల్లలకు మెనూ ప్రకారం వండే వంటలను పరిశీలించి రుచి చూశారు. అనంతరం ఎంపిడివో పైడితల్లి మాట్లాడు తూ అంగ న్వాడీ కేంద్రాల ద్వారా ప్రభు త్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అమలు చేయడం చేయాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణలో భాగముగా గర్భిణీలు బాలింతలకు ఇంటింటికి పౌష్టికాహారమును అంద ప్రీస్కూల్ పిల్లలకు ప్రతిరోజు గుడ్డు, పాలు, ఆకు కూరలు కాయగూరలతో భోజ నం అందించడం జరుగు తుంద ని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అంగన్వాడీ వర్కర్ లు మర్రాపు సావిత్రి, చింతల అరుణ, తదితరులు వున్నారు.

# జనవరి నెలలో సంక్రాంతితో పాటు సంక్షేమ పండుగ

**-జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు**



**గరివిడి/గుర్ల, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** గరివిడి మండలం గెడ్డపువలస గ్రామంలో గ్రామ సచివాలయం , రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను ప్రారంభోత్సవంను విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) శనివారం ప్రారంభించారు. ముందుగా గుర్ల మండలం జమ్ము గ్రామానికి చెందిన పంచాది సత్యవతి అనే మహిళకు వైద్య ఖర్చులు నిమిత్తం జిల్లా పరిషత్ నిధుల నుండి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయా చెక్కు అందజేశారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి యొక్క బోర్డును సచివాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసాల విజయలక్ష్మి విశ్వేశ్వరరావు, జడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, వైస్ ఎం.పి.పి.లు గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, గణపతిరాజు రామకృష్ణరాజు, పలాస నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు (పులి రాజు), మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనిసి కృష్ణం నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల రెండో వారంలో ఉప్పు సత్యాగ్రహం చిత్రం విడుదల

**-విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రత్యేక హెూదా సాధన పైనే సినిమా**

**-నిర్మాత, దర్శకుడు, కదానాయకుడు పి.సత్యరెడ్డి**



**విజయనగరం టౌన్, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** జనం ఎంటర్ప్రైజెస్ పతాకంపై నిర్మాణం జరిగిన ఉప్పు సత్యాగ్రహం చిత్రాన్ని అంతా చూసి విజయవంతం చేయాలని సినిమా దర్శకులు నిర్మాత రచయిత పి సత్యారెడ్డి కోరారు చిత్ర ప్రచార కార్యక్రమం కోసం చిత్ర బృందం రాష్ట్రంలోని అన్ని జిల్లాలను బస్సు యాత్ర ద్వారా తిరుగుతూ శనివారం విజయనగరం చేరుకున్నారు ఈ సందర్భంగా విజయనగరంలోని కోట జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు విశాఖ ఉక్కు ఎందరో మహనుభావుల ప్రాణ త్యాగాలతో లభించిందని అటువంటి ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తే ఆంధ్రప్రదేశ్ నష్టపోతుందని అన్నారు విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకునే లక్ష్యంతో ఈ చిత్రాన్ని నిర్మించామని అన్నారు ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ చివరిసారిగా ఈ చిత్రంలో నటించారని పాటలు రాశారని అన్నారు విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తదితర ప్రముఖులు ఈ చిత్రంలో నటించారన్నారు ఈ సినిమాను డిసెంబర్ నెల రెండవ వారంలో విడుదల చేస్తామని, ప్రజల కోసం తీసిన ఈ సినిమాను ప్రతి ఒక్కరూ చూసి విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో చిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు పరిశీలించిన తహసిల్దార్

**బిఎల్ఓ లకుసూచనలు అందించిన తహసిల్దార్ జివి జనార్ధన్**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** మండల పరిధిలోని గొట్టివలస గ్రామం లోప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ గేదెల వెంకట జనార్ధన్ శనివారం పరిశీలించారు. ఈమేరకు గ్రామంలోని 240,241, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటరు నమోదు వివరాలను బూత్ స్థాయి అధికారులు(బి ఎల్ ఓ)తిరుపతి భాస్కర రావు,రెడ్డి కుంతి,లను అడిగి తెలుసు కున్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందన్నారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి ఓటరుగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు, ఓటరు జాబితాలో పేరు లేని వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని. ఒకేసారి పెద్ద ఎత్తున ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు ఓటరు నమోదు అంశంలో పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో బూత్ స్థాయి అధికారులు(బి ఎల్ ఓలు)తిరు పతి భాస్కరరావు,రెడ్డి కుంతి ఉన్నారు.

# ఓటు నమోదుకు అవకాశం

**రెండు రోజులు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ ఓలు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఓటరు నమోదు మరియు సవరణ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతంశని వారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం, ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రోజుల్లో పోలింగ్ కేంద్రాలు వద్ద బూత్ స్థాయి అధికారులు విధిగా ఉండాలని పేర్కొన్నారు. ఒకేసారి పెద్ద ఎత్తున ఓటరు నమోదుకు సంబంధించి బిఎల్ ఓలు దరఖాస్తులు స్వీకరించ వద్దని సూచించారు. ఇదిలా వుండగా మండల పరిధిలోని మరుపెంట గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద అరకు పార్లమెంటు తెలుగు రైతు విభాగం కార్యదర్శి కండేన బలరామునాయుడు, అక్కేన నారాయణ రావులు ఓటరుల నమోదు,డెత్ లు, డబుల్ ఎంట్రీలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా బిఎల్ఓ గంట జనార్ధనరావుకు ఓటు నమో దుకు సంబంధించి దరఖా స్తులను అందజేశారు.

# నేడు శిష్టకరణం కుటుంబాల పిక్నిక్

**ఏర్పాట్లు పరిశీలించిన జయబాబు తదితరులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా పరిసర ప్రాంత మండలా లైన, పార్వతీపురం, కొమరాడ, గరుగబిల్లి, జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు సంబంధించి శిష్టకరణం కుటుంబాల ఆత్మీయ కలయక (పిక్నిక్) మండల పరిధిలోని సీతారాం పురం గ్రామ సమీపంలోని మామిడితోటలోఆదివారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శిష్టకరణాల సంఘం నాయ కులు బెలగాం జయబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత సంవత్సరం కంటే అధిక సంఖ్యలో, 6 మండలాల బంధువులు, కుటుంబ సపరివారంగా పాల్గొని,ఈ పిక్నిక్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి, సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పిల్లలకు ఆటలు, పాట లు,డాన్స్, పోటీ కార్యక్ర మాలు, మరియు వివాహ పరిచయ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్తీక మాసం పురష్కరించుకుని, వనస మారాధనలో భాగంగా ఈ కార్యక్రమము ఏటా నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

# బాలికలు ఆరోగ్యం పట్ల జాగర్తలు వహించాలి

**- నెలసరి సమయం లో పరిశుభ్రత చాలా అవసరం**

**- మంచి ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత తగ్గుదల**



**విజయనగరం టౌన్, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** బాలికలు మంచి ఆహార నియమాలు పాటించడం ద్వారా మంచి ఆరోగ్యం పొందగలరు అని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.పద్మ కుమారి తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బీసెంట్ స్కూల్ లో విద్యార్థినిలుకు నెలసరి సమస్యలు, రక్తహీనత, ఆహారం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు నెలసరి సమయం లో పరిశుభ్రత పాటించాలి అని తెలిపారు. నెలసరో సమయాల్లో మార్పులు ఉన్న, వేరే సమస్యలు కనబడుతున్న తల్లికి వివరించి డాక్టర్ ని సంప్రదించాలి అని తెలిపారు. మంచి ఆహారం సమయానికి తీసుకుంటూ, సరైన సమయానికి నిద్ర పోవాలి అని, మానసిక ఒత్తిడిలుకి దూరంగా ఉండాలి అని తెలిపారు. రోజు వ్యాయామం చేయడం లాంటి మంచి నియమాలు వల్ల మెరుగైన ఆరోగ్యం తో పాటు అనారోగ్యం, రక్తహీనత లాంటి ప్రధాన సమస్యలు నుండి దూరం కావచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పూర్తి కలిగి ఉండడం వల్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు కి గాని, ఉపాధ్యాయులు కి కానీ తెలియజేయాలి అని తెలిపారు. మంచి స్నేహాలు చేస్తూ మంచి ఆలోచనలు కలిగి ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణ శాంతి, కార్యదర్శి నీత విజ్ఞని, జ్యోతి బచవత్, రాధికరాణి, ఎం.వింధ్య

# పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉండాలి



**విజయనగరం టౌన్, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్ అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం శనివారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక రోజుల్లోనే కాకుండా నిరంతరం పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటే ప్రతీ ఒక్కరూ తమ ఓటు వున్నది, లేనిది చూసుకునే అవకాశం ఉంటుందని, బీఎల్వో ల ఫోన్ నంబర్ కూడా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. జాబితాలో పొరపాట్లు ఉంటే ఓటర్లు వెంటనే బీఎల్వో ల దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు. ఆన్లైన్ ద్వారా అప్లై చేసిన ఫారం 6, 8 లు సంబంధిత పోలింగ్ స్టేషన్ లు, సంబంధిత బీఎల్వో లకు చేరడం లేదని దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. తొలగించిన డూప్లికేట్ మరియు షిఫ్టెడ్ ఓట్లు మరలా జాబితాలో కనిపించకుండా చూడాలని అన్నారు. పొరపాట్లు సరిదిద్ది తుది జాబితా పారదర్శకంగా తయారు చేయాలని అన్నారు.

# తుఫాను పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఇన్చార్జి వైద్యాధికారి డాక్టర్ భాస్కరరావు వెల్లడి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దవల భాస్కర రావు అన్నారు. మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును శనివారం పరిశీలిం చడానికి వచ్చిన నేపథ్యంలో తుఫాను సందర్భముగా వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందజేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా దుతూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందుబాటులో ఉండా లని,సిబ్బంది ఎవరికి సెలవులు మంజూరు చేయడం జరగదని పేర్కొన్నారు. వరదల సమయం లో ప్రజలు పాము,తేలు కాట్లు కు గురయ్యే ప్రమాదం ఉందని, వ్యాధులు ప్రభలుటకు అవకా శం ఉందని వాటి చికత్సకు కావలసిన మందులు సిద్ధం చేసుకోవాలని అధికారులను అదేశించారు. ఆసుపత్రు లలో విద్యుత్ అంతరాయం వలన చికిత్సలకు ఆటంకం లేకుండా ముఖ్యంగా అత్యవసర చికిత్సలకు ఇబ్బంది కలగ కుండా జనరేటర్లు, ఇన్వర్టర్లను సిద్ధం చే యాలని ఆయన పేర్కన్నారు. బ్లీచింగ్, క్లోరినే షన్ నిల్వలు సిద్ధంగా ఉంచాల న్నా రు. వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ సాగర్ వర్మ,సిబ్బంది చింతా డ ఉదయ కుమారి, దాసరి మృత్యుంజ యరావు, అల్లు సింహాచలం ఉన్నారు.

# తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**



**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 2, మేజర్న్యూస్:** బంగాళా ఖాతం లో ఏర్పడిన తుఫాన్ ఈ నెల 3 నుండి 6 వ తేదీ వరకు జిల్లాపై ప్రభావం చూపనున్నట్లు తుఫాన్ హెచ్చరికలు ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. ముఖ్యంగా 4 నుండి 6 వరకు తీవ్ర తుఫాన్ హెచ్చరికలు ఉన్న దృష్ట్యా ఏ సమయం లోనైనా అత్యవసరంగా హాజరు కావడా నికి ప్రతి ఒక్కరూ సన్నద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తుఫాన్ వలన ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, శెలవులు కూడా మంజూరు చేయడం జరగవని, తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కోడానికి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. తుఫాన్, గాలుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బైటకు రావద్దని కోరారు.

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



మాకవరపాలెం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: మాకవరపాలెం మండలం చామంతిపురం పంచాయతీలో టిటిడి నిధులతో చేపట్టబోయే సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణ పనులకు శనివారం గ్రామ సర్పంచ్, వైసిపి జిల్లా కార్యదర్శి బద్దు గోవిందరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలో ఇప్పటికే వినాయకుని గుడి నిర్మాణం పూర్తయిందన్నారు. అలాగే సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ రెండు దేవాలయాల నిర్మాణానికి నిధులు సమకూర్చడానికి ఎమ్మెల్యే గణేష్ కఅషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తల్లికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న కుమార్తె



మునగపాక, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: మునగపాకలో తల్లికి తల కొరివి పెట్టి రుణం తీర్చుకున్న కుమార్తె. మునగపాక లో పీలా జగ్గయ్యమ్మ 72 సంవత్సరాల వయసులో శనివారం మృతి చెందింది. ఆమెకు కుమారులు ఎవరూ లేకపోవడం తో కుమార్తె దాడి వరాహ వెంకటలక్ష్మి తలకొరివి పెట్టి అంత్యక్రియల్లో పాల్గొని తల్లి రుణం తీర్చుకుంది. హిందూ సాంప్రదా యం ప్రకారం కుమారుడే అంత్యక్రి యలు నిర్వహించాల్సి వస్తుంది. జగ్గయ్య మ్మకు కుమారులు ఎవరూ లేకపోవడంతో ఆ అవకాశం కుమార్తె దాడి వరహా వెంకటలక్ష్మి లభించింది.

## ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడుకు సన్మానం



రావికమతం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్: మండలంలో మేడివాడ హై స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడును రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత అధికారులు ఘనంగా సన్మానించారు. అనకాపల్లి జీవి ఎం.సి గర్ల్స్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన సహిత విద్య ప్రత్యేక ఉపాధ్యాయులు ఒక్కరోజు వృత్యం తర శిక్షణ కార్యక్రమంనికి హాజరైన మహాలక్ష్మి నాయుడు ను రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత అధికారి వై నరసింహం పి అమ్మి నాయుడు అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత అధికారిణి శకుంతల లు సన్మానించారు ఈ సందర్భంగా మీరు మాట్లా డుతూ దివ్యాంగుల సంక్షేమానికి, ప్రభుత్వ రాయితీలు నూరు శాతం మంజూ రుకు మహాలక్ష్మి నాయుడు విశేషంగా కృషి చేశారన్నారు. అలాగే తనకున్న పరిచయాలతో పలువురు సేవా తత్పరులు గుర్తించి వారి ద్వారా మండలంలో దివ్యాంగుల కు అవసరమైన పరికరాలు, రోజువారీ ఉపయోగించే వస్తువులు వితరణ గా అందించేందుకు కూడా కృషి చేశారన్నారు దివ్యాంగుల లో చైతన్యం తీసుకొచ్చేందుకు సకలాంగులతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దడంలో మహాలక్ష్మి నాయుడు రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నారని కొనియాడారు.

## కొండచిలువను హతమార్చిన రైతులు



గొలుగొండ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: గొలుగొం డ మండల ం పప్పుశెట్టిపా లెం గ్రామ శివారు పంట పొలాల్లో శనివారం మధ్యాహ్నం కొండ చిలువ కనిపిం చింది. దీంతో రైతులు భ యాందోళనకు గురైంది. కొంత మంది రైతులు ధైర్యం చేసి దాన్ని హతమార్చారు. ఈ కొండ చిలువ సుమారు 12 అడుగులు ఉంటుం దని రైతులు తెలిపారు.

## నాగులపల్లి సహకార సంఘ పనితీరు చూసి
# మురిసిపోయిన ఒరిస్సా డీసీఎంప విద్యార్థులు

మునగపాక, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: సేవలలో ఆదర్శంగా ఉన్న నాగులపల్లి సహకార సంఘం, సహకార సంఘానికి సభ్యులు అందిస్తున్న సహకారం చూస్తుంటే అద్భుతమని ఒరిస్సా సహకార రాష్ట్ర యూనియన్ ప్రిన్సిపాల్ మమతా సాహు అన్నారు. అనకాపల్లి జిల్లా మునగపాక మండలం నాగులపల్లి పిఏసిఎస్ కు శనివారం ఒరిస్సా రాష్ట్ర సహకార యూనియన్ నుండి 30 మంది సహకార శాఖకు చెందిన అసిస్టెంట్ రిజిస్ట్రర్లు ఆడిటర్లు డి సి ఎం ఏ కోర్సులో భాగంగా అధ్యయనం చేయుటకు వచ్చారు. ఒరిస్సా రాష్ట్ర ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ డెవలప్మెంట్ గోపాల్పూర్, గంజాం జిల్లా ఒరిస్సా రాష్ట్రం నుండి స్టడీ టూర్ కింద 70వ డిసిఎంఏ కోర్స్ ఇన్స్పెక్టర్ సొసైటీస్ ఐసిఎస్ బృందం 30 మంది నాగులపల్లి సహకార సంఘం పనితీరు పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చారు. ఇక్కడ సహకార సంఘంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సభ్యుల సహకారం, వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార సంఘం నడుస్తున్న తీరు చూసి వారు ఆశ్చర్యపోయారు. సహకార సంఘంలో ఇంత అభివృద్ధి ఎలా సాధ్యమైందని వారు ఇక్కడ పాలకవర్గాన్ని ప్రశ్నించారు. బ్యాంకింగ్ లాకర్ విధానం, సహకార పరిధిలో నిత్యవసర సరుకులు పంపిణీ, రైతులకు అనుగుణంగా ఎరువులు విత్తనాలు పంపిణీకి వీలుగా గోడౌన్ సదుపాయం, ప్రతి ఏటా సంఘ సభ్యులకు డివిడెంట్ పంపిణీ, సంఘ సభ్యుల రుణ పరిమితిని బట్టి ఉచిత భీమా సదుపాయం, వ్యవసాయ రుణాలు తీసుకున్న సభ్యులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వారికి సంఘ చైర్మన్ మల్ల ఉమామహేశ్వరరావు, సంఘ సీఈవో మల్ల స్వామి కార్యకలాపములు వివరించారు. సహకార సంఘ సభ్యులు అందిస్తున్న సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని వారికి వివరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మమతా సాహూ మాట్లాడుతూ ఈ



అధ్యయనంలో సహకార సంఘంలో ఉన్న సభ్యులకు పూర్తిస్థాయిలో పరపతి పరపతేతర మరియు ఇతర సాంఘిక సంక్షేమ సంక్షేమ సేవలు సభ్యులకు పూర్తిస్థాయిలో అందించి సహకార స్ఫూర్తికి నిదర్శంగా నిలిచి నందుకు ఒరిస్సా రాష్ట్ర సహకార శాఖ ప్రిన్సిపాల్ శ్రీమతి మమతా సాహూ కొని కొనియాడారు. ఈ అధ్యాయనంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ మా రాష్ట్ర సహకార సంఘాల కంటే ఎంతో అభివృద్ధి పథంలో ఆంధ్ర రాష్ట్ర సహకార సంఘాలు ఉన్నాయని ఈ సంఘాల చూసి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని ఎంతో మురిసిపోయారు. వచ్చిన సహకార విద్యార్థులకు సంఘం తరఫున ఈ ప్రాంతంలో పండే బెల్లం అచ్చులను కానుకలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు శ్రీ నరాలశెట్టి బాబురావు, కొయిలాడ చిన్నఎర్రయ్యనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురం నిత్య అన్న సమారాధన



మునగపాక, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: వెంకటాపురం గ్రామంలో గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నిత్యా అన్నదాన కార్యక్రమం శనివారం ఈ అన్నదాన కార్యక్రమానికి ఎంపీటీసీ మద్దాల వీరి నాయు డు విరాళం అందజేశారు. శనివారం అన్నదాన కార్యక్రమాలు పూజా కార్యక్రమం లో జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ కోయిలాడ వెంకట్ శివాలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, వి ఆర్ ఓ లసంఘం రాష్ట్ర కోశాధికారి బొమ్మిరెడ్డిపల్లి శ్రీనివాసరావు పాల్గున్నారు.

## టోఫెల్ శిక్షణ పూర్తి చేసుకున్న
## ఉపాధ్యాయిని నాగజ్యోతికి అభినందనలు

రావికమతం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: ప్రతిష్టాత్మకమైన టోఫెల్ శిక్షణ పూర్తి చేసుకున్న మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయిని నాగజ్యోతి ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు మండలంలో మేడివాడ హైస్కూల్లో నిర్వహించిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెను సహచర ఉపాధ్యాయులు సన్మానించారు ఈ సందర్భంగా వీ రు మాట్లాడుతూ టోఫెల్ (టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ ఏ ఫారిన్ లాంగ్వేజ్) గతంలో విదేశీ ఇంగ్లీష్ విద్య చదువుకోవాలన్న పోస్ట్ గ్రాడ్యుట్లు విదేశీ స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మాత్రమే శిక్షణ పొందే వారన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభు త్వం ప్రాథమికోన్నత స్థాయి నుంచి విదేశీ ఇంగ్లీషు విద్యార్థులకు నేర్పించాలని నిర్ణయించి దన్నారు. దీనికోసం ఎప్పటికి ఇంగ్లీష్ మాధ్యమం బోధిస్తున్న ఉపాధ్యా యుల ను గుర్తించి వారికి విజయవాడలో టోఫెల్ పై శిక్షణ ఇచ్చిందన్నారు ప్రతిష్టాత్మకమైన ఇటువంటి శిక్షణ నాగజ్యోతి పూర్తి చేసుకోవడం పట్ల ఉపాధ్యా యులు అభినందించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ నేర్చుకు న్న ఈ శిక్షణను ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధ్యాయులకు వివరిస్తానని తెలియజేశారు

## నేడు కూడా ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం
### మండల ప్రత్యేక అధికారి రవికిరణ్



రావికమతం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: వాటర్ ల ప్రత్యేక నమోదు కేంద్రం మండలంలో అన్ని పోలింగ్ బూత్ ల వద్ద ఆదివారం కూడా కొనసాగుతుందని మండల ప్రత్యేక అధికారి బి రవికిరణ్ తెలిపారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి అర్హులైన ఓటర్ ఉపయోగించుకోవాలని కోరారు అర్హులైన వారికి ఓటు హక్కు ఉండాలన్నదే ఎన్నికల కమిషన్ లక్ష్యమని తెలిపారు దీనికోసం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఆదివారం కూడా సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు. కొత్త ఓటర్లు నమోదు సవరణ, తొలగింపులు చేర్పులు కు సంబంధించిన దరఖాస్తులు కూడా ఈ శిబిరం లో తీసుకుంటామని తెలిపారు వివిధ పార్టీల రాజకీయ నాయకులు కూడా శ్రద్ధ తీసుకొని తప్పులు లేని ఓటర్ల జాబితాకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ మురళీధర్, వీఆర్వో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు సంక్షేమ పథకాలు
### ఏపీ ట్రైకర్ డైరెక్టర్ సుర్ల లోవరాజు



కొయ్యూరు, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: మారుమూల పల్లెలో సైతం గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఏపీ ట్రైకర్ డైరెక్టర్ సుర్ల లోవరాజు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం కిటుముల పంచాయతీలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లోవరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అణగారిన వర్గాలు ఆదివాసీలు గిరిజన ప్రాంతవాసుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. 2024 ఎన్నికల్లో ఏజెన్సీ జిల్లాల్లో ఎంపీ ఎమ్మెల్యే స్థానాలను వైసిపి కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో వైయస్సార్సీపి తప్ప మరే పార్టీలను ప్రజల నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎటువంటి బేధ బావాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఈ సందర్భంగా లోవరాజు కోరారు.

## నాగులపల్లి సూలాల మహోత్సవ కరపత్రికను
## ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నబాబు రాజు



మునగపాక, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: సూలాల సంబరానికిఆది గా చెప్పుకునే నాగులపల్లి సూలాల మహోత్సవం నాలుగవ తేదీన జరగనుంది. ఈ ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యేకన్నబాబురాజుశనివారం ఆవిష్కరించారు. నాగులపల్లిలోగల శ్రీ పార్వతి సాంబమూర్తిల ఉత్సవం సందర్భంగా గ్రామస్తులు, భక్తులు మొక్కుబడి సూలాలు, భారీ సూలాలు, మేకులతో తయారుచేసిన పావకొల్లు ధరించి భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారని ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు తెలియజేశారు. కార్తీకమాసం మూడవ సోమవారం జరిగే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు నాగులపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మల్లకాశిసురేష్, బొడ్డేడ బుజ్జి, వైసిపి గ్రామశాఖఅధ్యక్షుడు కాండ్రేగుల ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు మోరా రమేష్, ఆంద్రమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగిని ఆత్మహత్య



నర్సీపట్నం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టౌన్ జాతీయ బ్యాంకులో పనిచేస్తున్న మహిళ బ్యాంకు ఉద్యోగి నర్సీపట్నం రూరల్ పరిధిలో మామిడితోటలో ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న నర్సీపట్నం రూరల్ ఎస్ఐ ధనుంజయనాయుడు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేసుకుని పరిస్థితిని పరిశీలించారు. పిమ్మట మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ధనుంజయనాయుడు తెలిపారు. కాగా మహిళ బ్యాంకు ఉద్యోగిని ఆత్మహత్యకు చేసుకున్న పరిస్థితులపై పోలీసులు పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించినట్టు తెలుస్తోంది.

## రఘు పాలెం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన
## జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పట్టం శెట్టి



మునగపాక, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును వాటర్లో జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పట్నం శెట్టి అన్నారు. ఆరుగురు పాలెం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శని ఆదివారాల్లో ప్రత్యేక నమోదు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ మంజులవాని, తాసిల్దార్ వినయ్ కుమార్, ఎంపీడీవో మన్మధరావు, సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దొడ్డి కృష్ణ, కార్యదర్శి కే.టి రమణ, సచివాలయ సిబ్బంది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపాస్ రాష్ట్ర కార్యదర్శిగా
## జోగుంపేట హైస్కూల్ టీచర్



గొలుగొండ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ ం(ఏపియుఎస్) రాష్ట్ర కార్యదర్శిగా జోగుంపేట ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఎంపి.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయవాడలో జరిగిన ఈ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ, కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఎంపి శ్రీనివాసరావుని పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# జగనన్నను ఆశీర్వదించండి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం
### - పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

చింతపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: మన అందరికీ మంచి చేసి మనకు అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ఆశీర్వదించాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. చింతపల్లి మండలం బెన్నవరం గ్రామ సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా 32 సంక్షేమ పథకాలతో కూడిన మా నమ్మకం నువ్వే జగన్ బోర్డును ప్రారంభించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ సందర్భంగా తమకు తెలియజేసిన సమస్యలను పరిష్కారం చేసుకోవడం జరిగిందని మరికొన్ని పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. జంక్షన్ నుంచి బెన్నవరం పంచాయతీకి వచ్చేందుకు అవసరమైన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని నిధులు మంజూరయ్యాని టెండర్ పిలవాల్సిందని చెప్పారు. ఈ పంచాయతీ పరిధిలో రూ.10.85 కోట్లు ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందజేసింది అని చెప్పారు. ఒక అమ్మఒడికే కోటి 90 లక్షల రూపాయలు ప్రభుత్వం మన పంచాయతీకి అందజేసిందని పెన్షన్ రూపంలో నాలుగు కోట్ల 77 లక్షల రూపాయలు ఇచ్చిందని పేర్కొన్నారు ఇదివరకు మనమంతా ఎన్నుకున్న ఏ ముఖ్యమంత్రి అయినా మేము ప్రజలకు ఇంత మొత్తంలో డబ్బులు ఇవ్వగలిగాం అని ధైర్యంగా చెప్పగలిగారా? అని ఆమె ప్రశ్నించారు. ఏ నాయకుడైనా ఇంత భారీ మొత్తంలో ప్రజలకు ఆర్థిక సహకారం



అందించారా? అని ఆమె అన్నారు. భారతదేశంలోని ఇంత గొప్ప నాయకుడు మరెక్కడ ఉండబోరన్నారు. అవినీతికి అవకాశం లేకుండా ప్రజల డబ్బులను ప్రజలకే పంచుతున్న ఏకైక నాయకుడు జగన్ గారు అన్నారు. అందుకే రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గెమ్మిలి సోనియా, సచివాలయం కన్వీనర్లు బచ్చల బొజ్జన్న దొర, వార్డు మెంబర్ పాలిక గోవిందు, ఎంపీపీ కోరా అనూషా దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దురియ పుష్పలత, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లి, ఎంపిటిసి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులకు చెత్త బుట్టలు పంపిణీ



గొలుగొండ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: పారిశుద్య మెరుగుదలకు ప్రజలంతా సహకరించాలని పాతమల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, ఆనంద్‌లు తెలిపారు. పారిశుద్యం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన చెత్త బుట్టలను ఆమె గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థులకు రెండు రకాల చెత్త బుట్టలను అందిస్తున్నామని, తడి పొడి చెత్తలను వేరువేరుగా నిల్వ చేసి పారిశుద్య కార్మికులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గన్నారు.

## ఓటర్ల జాబితాలో తప్పులను సరి చేయండి



గరివిడి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: ఓటర్ జాబితా పరిశీలనలో తప్పులను సరి చేయాలని మాజీ మంత్రి కిమిడి మృణాళిని తెలిపారు. శనివారం శివరాం గ్రామంలో పోలింగ్ స్టేషన్ వద్ద జరుగుతున్న ఓటర్ పరిశీలన కార్యక్రమం ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మృణాళిని మాట్లాడుతూ ఓటర్ జాబితాలో మరణించిన వారు ఓట్లు తొలగించాలి అన్నారు. దొంగ ఓట్లును తొలగించాలిని అన్నారు. ఓటర్ జాబితాలో పారదర్శకం గా వ్యవహారించాలిని కోరారు. ఈ కార్యక్రమం లో పైల బలరాం, సారెపాక సురేష్ బాబు, కుమిలి శ్రీనివాస రావు, గవిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంకు ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభం

అరకులోయ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయ నుంచి భద్రాచలంకు ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభమైంది. పాడేరు ఆర్టీసీ డిపో నుంచి నడిచే ఈ బస్సు సర్వీసును అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ శనివారం మధ్యాహ్నం ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే భూమి పూజ చేసి, పచ్చ జెండా ఊపి, పాడేరుకు తన సొంత సొమ్ముతో టికెట్టు తీసి బస్సులో కొద్దిసేపు ప్రయాణించారు. ఎమ్మెల్యే తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడుచెట్టి. పాల్గుణ మాట్లాడుతూ పర్యాటకులు, వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, దైవభక్తుల సౌకర్యార్థం రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్సు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. భద్రాచలం కు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రత్యేకంగా బస్ సర్వీస్ ను ప్రారంభించినట్టు ఆయన చెప్పారు. ఈ ప్రత్యేక బస్సు సేవలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఉదయం 11:30 గంటలకు పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఈ బస్సు బయలుదేరి 12: 30 గంటలకు అరకులోయకు చేరుకుంటుందన్నారు. ఇక్కడ నుంచి మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ కు మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకుంటుందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు నుంచి చింతపల్లి, సీలేరు, డొంకరాయి చింతూరు, కూనవరం, నెల్లిపాక మీదుగా రాత్రి 11 గంటలకు భద్రాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ కు చేరుకుంటుందని ఆయన వివరించారు. మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు భద్రాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బయలుదేరే ఆర్టీసీ బస్సుమధ్యాహ్నం 3:45 గంటలకు పాడేరుకు చేరుకుంటుందని ఆయన తెలిపారు. తన నియోజకవర్గం పరిధిలోని హుకుంపేటలో ఈ నెల12వ తేదీన నిర్వహించ తలపెట్టిన వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్టు శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణ తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈనెల13వ తేదీన సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు బస్సు యాత్ర నిర్వహణలో



జరిగిన మార్పును పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజన ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు గమనించాలని ఆయన కోరారు. ఈ నెల 13న జరిగే యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని శాసనసభ్యుడు విజ్ఞప్తి చేశారు. పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, అరకులోయ ఎమ్మెల్యే చెట్టి. పాల్గుణ సూచనల మేరకు భద్రాచలంకు నూతనంగా బస్సు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని బస్సును నడుపుతున్నట్టు ఆయన చెప్పారు. లక్ష్యానికి మించి ప్రయాణీకులు ఈ బస్సు సేవలను వినియోగించినట్టయితే బస్సులో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే మాజీ ఎంపీటీసీ బుర్జ.సుందరరావుకు వృద్ధాప్య పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, గిరిజన ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న పెద్దలైన చెట్టి.వినయ్, శెట్టి.వెంకట్రావు, పాడి రమేష్, ఎల్.బి.బీమరాజు, ఎల్బీ. కిరణ్ కుమార్, బుర్జ.సుందరరావు, ముఖీ.సాంబ, మాధురిశివ, శెట్టి. రామారావు, అప్పలస్వామి, ఆర్టీసీ సిబ్బంది రాజు, గుప్తా తదితరులు పాల్గొన్నారు.